1St Year Happy Work Anniversary.

షణ్ముఖ SHANMUKHAVELUGU వెలుగు
RNI : APTEL / 2023 / 89152
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
THE POWER OF PEN RK

సంపుటి : 2 సంచిక : 360 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 30 డిసెంబర్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 360 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Tuesday 30 December 2025 PAGES : 8 PRICE : 3/-

# ప్రజాభీష్టం మేరకే జిల్లాల్లో మార్పులు.. ఏపీ క్యాబినెట్ నిర్ణయాలు ఇవే..



(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 29)

క్యాబినెట్‌లో 24 అంశాలను చర్చించి ఆమోదం తెలిపినట్లు ఆంధ్రప్రదేశ్ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయాలను మంత్రులు నాదెండ్ల మనోహర్, సత్యకుమార్‌తో కలిసి అనగాని వెల్లడించారు. సాంఘిక సంక్షేమ శాఖలో రుణాలు తీసుకున్న వారికి ఉపశమనం కల్పించామన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఆమోదించామన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు జిల్లాల ఏర్పాటులో మార్పులు, చేర్పులు చేసినట్లు తెలిపారు. 9 జిల్లాల్లో మాత్రం ఎలాంటి మార్పులు చేయలేదని.. 17 జిల్లాల్లో కొన్ని మార్పులు చేసినట్లు వెల్లడించారు. ప్రజల కోరిక మేరకు డివిజన్లు, మండలాలు మార్చామన్నారు. గత ప్రభుత్వం సరిగా ఆలోచించకుండా జిల్లాల విభజన చేసిందని విమర్శించారు. గతంలో పారదర్శకంగా చేసుంటే ఈ సమస్యలు వచ్చేవి కావని మంత్రులు నాదెండ్ల, సత్యకుమార్ వ్యాఖ్యానించారు.

**వారి ఫొటోలు ఉండవు: సత్యప్రసాద్**

"గ్రేటర్ విజయవాడ, గ్రేటర్ తిరుపతి ప్రతిపాదనలు ఉన్నాయి. గ్రేటర్ సిటీలుగా అభివృద్ధి చేస్తామని సీఎం అన్నారు. రాజముద్రతో 21.8 లక్షల పాస్‌బుక్‌లు పంపిణీ చేస్తున్నాం. జనవరి 9లోగా పాస్‌బుక్‌ల పంపిణీ పూర్తి చేస్తాం. తప్పులు సరిచేశాకే పాస్‌బుక్‌లు ఇవ్వాలని ఆదేశించాం. పాస్‌బుక్‌లపై గత పాలకుల ఫొటోలు తొలగించాం. పోలవరం పరిసర ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని సీఎం చంద్రబాబు చెప్పారు. రాయచోటిని మరింత అభివృద్ధి చేసేందుకు సీఎం హామీ ఇచ్చారు. మంత్రి మండిపల్లిని పిలిచి సీఎం చంద్రబాబు ఓదార్చారు. పరిపాలనా సౌలభ్యం కోసం నిర్ణయాలు తీసుకున్నాం" అని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. -మిగతా 2లో

# జిల్లా కేంద్రంగా ఉన్న రాయచోటిని మార్చడంపై కన్నీటిపర్యంతమైన మంత్రి రాంప్రసాద్ రెడ్డి

## ఏపీ క్యాబినెట్ సమావేశంలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి భావోద్వేగం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 29)

ఆంధ్రప్రదేశ్ క్యాబినెట్ సమావేశంలో సోమవారం అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. రవాణా, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తీవ్ర భావోద్వేగానికి గురై కన్నీటిపర్యంతమయ్యారు.



అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటిని మార్చి, అన్నమయ్య జిల్లా కేంద్రంగా మదనపల్లెను చేర్చే ప్రతిపాదనపై చర్చ జరుగుతున్నప్పుడు ఈ సంఘటన జరిగింది. సమావేశంలో ఈ అంశం ప్రస్తావనకు రాగానే మంత్రి రాంప్రసాద్ రెడ్డి తీవ్ర ఆవేదనకు లోనయ్యారు. తన నియోజక వర్గ కేంద్రం ప్రాధాన్యం -మిగతా 2లో

# ఆంధ్రా కోడలిని.. పీఎం లంక కుమార్తెని గ్రామాభివృద్ధిలో రాష్ట్రస్థాయిలో ముందుండాలి

## కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్




(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,డిసెంబర్ 29)

రాష్ట్రంలో యువత ఏఐ శిక్షణ తీసుకోవాలంటే పశ్చిమగోదావరి జిల్లా పెదమైనవాని (పీఎం) లంక రావాల్సిందేనని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. మహిళల మద్దతుతోనే ఈ గ్రామంలో అభివృద్ధి సాధ్యమైందని, ఆంధ్రా కోడలిగా పీఎం లంక కుమార్తెగా తనను ఆదరిస్తున్నారన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా పీఎం లంకలో ఏర్పాటుచేసిన వివిధ కార్యక్రమాల్లో -మిగతా 2లో

# పోలవరం లేని జిల్లాకు ఆ పేరెంటి?..

- మంత్రి దుర్గేశ్ సందేహానికి సీఎం చంద్రబాబు సమాధానం
- పోలవరం జిల్లా పేరుపై ఏపీ కేబినెట్‌లో ఆసక్తికర చర్చ
- మంత్రి కందుల దుర్గేష్ ప్రశ్నకు సీఎం చంద్రబాబు వివరణ
- నిర్వాసితుల కారణంగానే ఆ పేరు పెట్టాల్సి వచ్చిందని వెల్లడి
- యూనిట్‌కు 13 పైసల మేర విద్యుత్ ఛార్జీల తగ్గింపు
- ప్రతి జిల్లాకు ఓ పోర్టు ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 29)

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశంలో జిల్లాల పేర్ల పునర్వ్యవస్థీకరణపై ఆసక్తికర చర్చ జరిగింది. "పోలవరం ప్రాజెక్టు లేకుండా పోలవరం జిల్లా అని పేరు ఎందుకు?" అని మంత్రి కందుల దుర్గేశ్ అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి చంద్రబాబు తనదైన శైలిలో బదులిచ్చారు. సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ సంభాషణ చోటుచేసుకుంది. మంత్రి దుర్గే సందేహంపై స్పందించిన చంద్రబాబు.. "పోలవరం నిర్వాసితులు ఆ ప్రాంతంలో ఉన్నందునే జిల్లాకు ఆ పేరు పెట్టాల్సి వచ్చింది" అని స్పష్టత ఇచ్చారు. ఇందుకు ఉదాహరణగా ఎన్టీఆర్ జిల్లాను ప్రస్తావించారు. "ఎన్టీఆర్ సొంత ఊరు లేకుండానే ఎన్టీఆర్ జిల్లా ఉంది కదా?" అని గుర్తుచేశారు. మహానుభావుల పేర్లను పరిగణనలోకి తీసుకుని ఇలాంటి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని ఆయన సూచించారు. ఈ సమావేశంలో మరికొన్ని కీలక నిర్ణయాలు కూడా తీసుకున్నారు. -మిగతా 2లో

# వైకుంఠద్వార దర్శనం.. విద్యుద్దీపకాంతుల్లో తిరుమల

(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 29)

వైకుంఠనాథుడు శ్రీవేంకటేశ్వరస్వామివారి పది రోజుల వైకుంఠద్వార దర్శనాలకు తిరుమల తిరుపతి



దేవస్థానం (తితిదే) విస్తృత ఏర్పాట్లు చేసింది. శ్రీవారి ఆలయాన్ని రంగురంగుల పుష్పాలతో, విద్యుద్దీపాలంకరణతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. తితిదే ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన అలంకరణలు భక్తులను కనువిందు చేస్తున్నాయి. ఆలయంలోని ధ్వజస్తంభం, బలిపీఠాన్ని చూడచక్కగా ముస్తాబు చేశారు. వైకుంఠ ప్రదర్శన మార్గంలోని అలంకరణకు ప్రత్యేకమైన పూలను -మిగతా 2లో

# విశాఖ పోర్టు డిప్యూటీ ఛైర్‌పర్సన్‌గా తొలి మహిళా ఐఏఎస్ నియామకం

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,డిసెంబర్ 29)

విశాఖపట్నం పోర్టు అథారిటీ డిప్యూటీ ఛైర్ పర్సన్‌గా మహిళా ఐఏఎస్ అధికారిణి రోష్ని అపరాంజి



కోరాటి (ఐఏఎస్) సోమవారం బాధ్యతలు స్వీకరించారు. విశాఖ పోర్టులో ఈ పదవిని చేపట్టిన తొలి మహిళా ఐఏఎస్ అధికారిణి కావడం విశేషం. అస్సాం-మేఘాలయ కేడర్‌కు చెందిన ఆమె తన విద్యాభ్యాసమంతా విశాఖలోనే పూర్తి చేశారు. ఆమె తండ్రి విశాఖపట్నం పోర్టు హై స్కూల్‌లో ప్రధానోపాధ్యాయుడిగా సేవలందించారు. తండ్రి సేవలు అందించిన సంస్థకు కుమార్తె డిప్యూటీ ఛైర్ పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించడం గమనార్హం. ఏప్రిల్ 3, 1984లో జన్మించిన రోష్ని.. ఆంధ్రా విశ్వవిద్యాలయం నుంచి జర్నలిజం, -మిగతా 2లో

# ఈ కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ పాల్గొన్నాలి: అచ్చెన్నాయుడు, పల్లా శ్రీనివాసరావు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 29)

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు 'ప్రజల సేవలో ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా రేపు, ఎల్లుండి ప్రతి నాయకుడు ప్రజల వద్దకు వెళ్లి ప్రభుత్వ పనితీరును వివరించాలని సూచించారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కొత్తగా నియమితులైన పార్లమెంటరీ స్థాయి అధ్యక్షులతో నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్‌లో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, రాష్ట్రం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు సమర్థవంతమైన నాయకత్వంలో ఎన్నికల హామీలన్నింటినీ వేగంగా అమలు చేశామని స్పష్టం చేశారు. ఎన్డీయే ప్రభుత్వ సహకారంతో రాష్ట్రాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రభుత్వం అమలు చేసిన కీలక పథకాల వివరాలను ఆయన తెలియజేశారు. 'తల్లికి వందనం' ద్వారా 67.27 లక్షల మంది విద్యార్థులకు రూ.10,090 కోట్లు, 'అన్నదాత సుఖీభవ' కింద 46 లక్షల మంది రైతులకు రూ.6,310 కోట్లు వారి ఖాతాల్లో జమ చేశామని వివరించారు. అదేవిధంగా 'స్త్రీ శక్తి' పథకంతో మహిళలకు, అలాగే దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని గుర్తుచేశారు. -మిగతా 2లో

# జంగారెడ్డిగూడెం కల్తీ మద్యం మరణాలన్నీ జగన్ హత్యలే: మంత్రి కొల్లు




(షణ్ముఖ వెలుగు, అమరావతి, డిసెంబర్ 29)

మద్యం విషయంలో కుట్రలు, తప్పులు చేసి తప్పించుకోవడం అసాధ్యమని ఏపీ మంత్రి కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు. జంగారెడ్డిగూడెం కల్తీ మద్యం మరణాలన్నీ వైఎస్ జగన్ హత్యలేనని విమర్శించారు. కేసు విచారణ జరగకుండా ఐదేళ్లపాటు అడ్డుకున్నారని వ్యాఖ్యానించారు. సిట్ విచారణలో జగన్ అరాచకాలన్నీ బట్టబయలయ్యాయని తెలిపారు.

# బంగ్లాదేశ్ చొరబాటుదారులు దేశంలో ఎక్కడున్నా పంపించేస్తాం: అమిత్ షా

## అసోంలో నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడిన అమిత్ షా



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,డిసెంబర్ 29)

భారతదేశంలో ఎక్కడ ఉన్నా బంగ్లాదేశ్ చొరబాటుదారులను వెనక్కి పంపిస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. అసోంలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, సరిహద్దులు దాటి రాష్ట్రంలోకి చొరబడిన బంగ్లాదేశీయులు ఇక్కడి ప్రజల సంస్కృతి, గుర్తింపులకు ముప్పుగా పరిణమిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వారిని ఓటు బ్యాంకుగా చూస్తోందని ఆయన ఆరోపించారు. ఆ ఓటు బ్యాంకును కాపాడుకునేందుకు ప్రతిపక్ష కూటమి ఓటరు జాబితా ఎస్ఐఆర్‌ను వ్యతిరేకిస్తోందని విమర్శించారు. అసోంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నో ఏళ్లు అధికారంలో ఉన్నప్పటికీ రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని దుయ్యబట్టారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రజల సాంస్కృతిక గుర్తింపును కాపాడటంతో పాటు రాష్ట్ర సమగ్ర అభివృద్ధిపై దృష్టి సారించిందని తెలిపారు. బంగ్లాదేశ్ చొరబాటుదారులు -మిగతా 2లో

# భక్తులకు అందుబాటులోకి శ్రీగిరి మెట్ల మార్గం భక్తుల హర్షం





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 29)**

శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి కొండ పైకి భక్తులతో పాటు స్థానికులు సులభంగా చేరుకునేందుకు వీలుగా గతంలో నిర్మించిన మెట్ల మార్గం చెత్తాచెదారం పేరుకుపోయి అపరిశుభ్రంగా మారి భక్తులు ఆ మార్గంలో వెళ్లలేని పరిస్థితి ఒంగోలు నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ కె వెంకటేశ్వరరావు దృష్టికి రావడంతో ఆయన మెట్ల మార్గాన్ని వెంటనే శుభ్రపరిచి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను సిబ్బందిని ఆదేశించారు. కమిషనర్ ఆదేశాలతో నగరపాలక సంస్థ అధికారులు సిబ్బంది సోమవారం మెట్ల మార్గాన్ని శుభ్ర పరచడంతో పాటు అవసరమైన మరమ్మతులను నిర్వహించి వినియోగంలోకి తీసుకు వచ్చారు,పరిసరాలను శుభ్రపరిచారు. దీనితో భక్తులతో పాటు స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భక్తులకు స్థానికులకు ఎంతో కీలకమైన మెట్ల మార్గాన్ని వినియోగంలోకి తీసుకువచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఒంగోలు నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ కే వెంకటేశ్వరరావుతో పాటు సంబంధిత అధికారులు, సిబ్బందికి శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు ధర్మకర్తల మండలి ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం వైకుంఠ ఏకాదశి ముక్కోటి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు సులభంగా శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకునేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు శ్రీ గిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి తెలిపారు. మంగళవారం ఉదయం 5 గంటల నుంచి భక్తులు ఉత్తర ద్వారం గుండా శ్రీవారిని దర్శించుకునేందుకు ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. అలాగే భక్తులు తక్కువ సమయంలో శ్రీవారిని దర్శించుకునేందుకు శ్రీగిరి దేవస్థానం నిర్వాహకులు శీఘ్ర దర్శన టోకెన్లను ముందస్తుగా భక్తులకు అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. శ్రీవారి శీఘ్ర దర్శనం టోకెన్లకు భక్తుల నుండి చక్కటి ప్రతిస్పందన లభించినట్లు తెలిపారు.

## మొదటి పేజీ తరువాయి

# పోలవరం లేని జిల్లాకు ఆ పేరేంటి?..

పశ్చిమ గోదావరి మినహా రాష్ట్రంలోని ప్రతి జిల్లాలోనూ ఓడరేవు ఉండేలా చర్యలు చేపట్టాలని, పశ్చిమ గోదావరిలో పోర్టు ఏర్పాటు సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రజలకు ఊరటనిస్తూ యూనిట్‌కు 13 పైసల చొప్పున విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తున్నట్లు ప్రకటించారు.వీటితో పాటు కుప్పం, దగదర్తిలో ఎయిర్‌పోర్టుల అభివృద్ధికి కేబినెట్ ఆమోదం తెలిపింది. అమరావతిలో ఏఐఆర్ఏఎస్-క్వాంటమ్ కాన్ఫరెన్స్ నిర్వహణకు కూడా పచ్చజెండా ఊపింది. రాష్ట్ర అభివృద్ధి, పరిపాలనా సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పలు అంశాలపై మంత్రివర్గం చర్చించి కీలక నిర్ణయాలు తీసుకుంది.

# బంగ్లాదేశ్ చొరబాటుదారులు దేశంలో ఎక్కడున్నా పంపించేస్తాం: అమిత్ షా

ఆక్రమించుకున్న లక్షకు పైగా బిఘాల భూమిని ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం విడిపించిందని కొనియాడారు. రాష్ట్రంలో పాతుకుపోయిన చొరబాటుదారులను పూర్తిగా నిర్మూలించడానికి బీజేపీకి మరో అవకాశం ఇవ్వాలని కోరారు. గత 11 ఏళ్లలో బీజేపీ ప్రభుత్వం రాష్ట్రంలోని పలు మిలిటెంట్ సంస్థలతో శాంతి ఒప్పందం చేసుకుందని గుర్తు చేశారు.

# ఈ కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ పాల్గొన్నాలి: అచ్చెన్నాయుడు, పల్లా శ్రీనివాసరావు

'దీపం' పథకం కింద అర్హులైన వారికి ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు అందిస్తున్నామని, ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కింద రూ.50,000 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. మత్స్యకారులు, ఆటో డ్రైవర్లు, చేనేత కార్మికుల సంక్షేమానికి కూడా అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే డీఎస్సీ, కానిస్టేబుల్ పోస్టుల భర్తీ ప్రక్రియ ప్రారంభమైందని, 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. 'స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర' కార్యక్రమం ద్వారా ఇంటింటికీ చెత్త సేకరణ, రూ.4,000 కోట్లతో రోడ్ల నిర్మాణం, మరమ్మతులు చేపట్టినట్లు పేర్కొన్నారు.అనంతరం టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. గత జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రం అన్ని విధాలా నష్టపోయి అగమ్యగోచరంగా మారిందని విమర్శించారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం ఇప్పుడు విధ్వంసం నుంచి వికాసం దిశగా పరుగులు పెడుతోందన్నారు. తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావించి రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని వివరించారు. పార్టీ అందరికీ అవకాశాలు కల్పిస్తుందని, నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వ పనితీరును తెలుసుకునేందుకు 'మై టీడీపీ' యాప్‌ను ఉపయోగించుకోవాలని సూచించారు.

# విశాఖ పోర్టు డిప్యూటీ ఛైర్‌పర్సన్‌గా తొలి మహిళా ఐఏఎస్ నియామకం

మాస్ కమ్యూనికేషన్స్‌లో మాస్టర్స్‌లో గోల్డ్ మెడల్ సాధించారు. జిల్లా, రాష్ట్ర, కేంద్ర స్థాయిల్లో ఆమెకు విస్తృత పరిపాలనా అనుభవం ఉంది. అస్సాంలోని జోర్హాట్ జిల్లాకు అదనపు ఉప కమిషనర్‌గా, అదే జిల్లాకు కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్‌గా సేవలందించారు. విశాఖ పోర్టు అథారిటీకి డిప్యూటీ ఛైర్‌పర్సన్‌గా నియమితులవడానికి ముందు డిప్యుటేషన్‌పై విశాఖ స్పెషల్ ఎకనామిక్ జోన్ (%జఐజూఎ%)లో జాయింట్ డెవలప్‌మెంట్ కమిషనర్‌గా విధులు నిర్వర్తించారు. 2018లో ప్రజా పరిపాలనలో విశిష్ట సేవలకుగాను ప్రధాని అవార్డు సహా అనేక పురస్కారాలు అందుకున్నారు.

# వైకుంఠద్వార దర్శనం.. విద్యుద్దీపకాంతుల్లో తిరుమల

వినియోగించారు. శ్రీవారి ఆలయం ఎదుట అలంకరణ భక్తులను మరింతగా ఆకట్టుకుంటోంది. ఆలయ ప్రాకారాలు, గోపురాలు రంగురంగుల విద్యుద్దీపాలతో మిరమిట్లు గొల్పుతున్నాయి. వైకుంఠ ప్రదక్షిణ చేసే భక్తులు దైవలోకాన్ని చూసిన అనుభూతి పొందేలా తితిదే ముస్తాబు చేసింది.

# ప్రజాభీష్టం మేరకే జిల్లాల్లో మార్పులు.. ఏపీ క్యాబినెట్ నిర్ణయాలు ఇవే..

**కేంద్రం నుంచి సంపూర్ణ మద్దతు: సత్యకుమార్**

"ఆర్థిక సమస్యలు ఉన్నా ఇచ్చిన మాట ప్రకారం ముందుకెళ్తున్నాం. గతంలో జరిగిన విధ్వంసకర చర్యలను సరి చేస్తున్నాం. మహిళలకు ఆర్థిక స్వేచ్ఛ కల్పించే దిశగా అనేక కార్యక్రమాలు చేపట్టాం. మౌలిక వసతుల కోసం దాదాపు రూ. 3 లక్షల కోట్లను ఖర్చు చేస్తున్నాం. కొప్పర్తి, ఓర్వకల్లుకు పెట్టుబడులు భారీగా వస్తున్నాయి. మచిలీపట్నం నుంచి హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ వరకు రోడ్డు వెళుంది. కేంద్రం నుంచి సంపూర్ణ సహకారం అందుతోంది. గత ప్రభుత్వం మాదిరిగా పథకాలకు తమ పేర్లను కాకుండా.. మహనీయుల పేర్లను పెడుతున్నాం. దీనిపైనా మంత్రివర్గంలో చర్చ జరిగింది" అని మంత్రి సత్యకుమార్ తెలిపారు.

**రహదారుల కోసం భారీగా నిధులు: నాదెండ్ల మనోహర్**

"ఈ ఏడాదిలో ప్రభుత్వపరంగా చాలా కార్యక్రమాలను అమలు చేశాం. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సహకారంతో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కలిసి దిగ్విజయంగా చేసిన పనులు గురించి చర్చించాం. గతంలో ఎన్నడూ లేని విధంగా రూ. 50 వేల కోట్ల వరకూ ఎన్టీఆర్ భరోసా పేరిట పింఛన్లు అందించాం. సచివాలయాల విషయంలోనూ చాలా మార్పులు చేశాం. ఇప్పటి వరకు రూ. 1200 కోట్లు వెచ్చించి రోడ్లను వేశాం. రూ. 2,500 కోట్లు మంజూరు చేసి రోడ్లను మరమ్మతు చేయిస్తున్నాం. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రతి గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమం తీసుకొచ్చారు. విశాఖలో పెద్ద ఎత్తున పెట్టుబడులను సీఎం చంద్రబాబు నాయకత్వంలో తీసుకొచ్చాం. ఐటీ సేవలను మరింత విస్తృతం చేసి అభివృద్ధి చేసేందుకు ప్రయత్నాలను ముమ్మరం చేశాం. పోలీసు శాఖను బలోపేతం చేశాం. గ్రామ, వార్డు సచివాలయాలను స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డుగా మారుస్తున్నాం" అని మనోహర్ తెలిపారు.

# జిల్లా కేంద్రంగా ఉన్న రాయచోటిని మార్చడంపై కన్నీటిపర్యంతమైన మంత్రి రాంప్రసాద్ రెడ్డి

కోల్పోతుందనే ఆందోళనతో ఆయన భావోద్వేగాన్ని ఆపుకోలేకపోయారు. వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి రాంప్రసాద్ రెడ్డిని స్వయంగా ఓదార్చారు.రాయచోటిని జిల్లా కేంద్రంగా కొనసాగించడంలో ఉన్న సాంకేతిక ఇబ్బందులను, పరిపాలనాపరమైన సవాళ్లను సీఎం ఆయనకు వివరించారు. అదే సమయంలో, రాయచోటి అభివృద్ధి విషయంలో ఎలాంటి ఆందోళన వద్దని భరోసా ఇచ్చారు. "రాయచోటి అభివృద్ధి బాధ్యతను నేను ప్రత్యేకంగా చూసుకుంటాను" అని చంద్రబాబు హామీ ఇచ్చినట్లు తెలిసింది.ప్రస్తుతం రాంప్రసాద్ రెడ్డి రాయచోటి నియోజకవర్గం నుంచే ఎమ్మెల్యేగా గెలిచి, మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. క్యాబినెట్ సమావేశంలో చోటుచేసుకున్న ఈ ఘటన చర్చనీయాంశంగా మారింది.

# ఆంధ్రా కోడలిని.. పీఎం లంక కుమార్తెని గ్రామాభివృద్ధిలో రాష్ట్రస్థాయిలో ముందుండాలి

మంత్రి పాల్గొన్నారు. ముందుగా డిజిటల్ భవనంలో ఏర్పాటుచేసిన సైయెంట్ ఏఐ, ఫ్యూచర్ స్కిల్ హబ్‌ను ప్రారంభించారు. అనంతరం బహిరంగసభలో మాట్లాడుతూ.. 'మహిళలు, రైతులు, యువతకు భవిష్యత్తులో ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో మోడల్ ఏఐ ఆధారిత నైపుణ్య కేంద్రం ఏర్పాటు చేశాం. ఇక్కడ ఉన్న స్మార్ట్ తరగతి గదులు, డ్రోన్ శిక్షణ పరికరాలు, ఓపెన్‌సోర్స్ ఏఐ సాధనాలు, రియల్ టైం ట్రాకింగ్, కేంద్రీకృత అభ్యసన నిర్వహణ వ్యవస్థ ద్వారా నైపుణ్యాలు పెంచవచ్చు.

**రెండో స్థానంలో పీఎం లంక శిక్షణ కేంద్రం**

ప్రధాని మోదీ ఆలోచనతోనే తూర్పుతాళ్లు, పీఎం లంక గ్రామాలను దత్తత తీసుకున్నా. తూర్పుతాళులో తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రజలు సహకరించలేదు. పీఎం లంకలో మహిళల మద్దతు లభించింది. తుపాను, వరదల సమయంలో ప్రజల రక్షణ, పంచాయతీ అవసరాలకు డిజిటల్ భవనం నిర్మించాం. ఏడాది నుంచి పీఎం విశ్వకర్మ పథకం కింద 13 రకాల ట్రేడ్స్‌లో శిక్షణ ఇస్తున్నాం. దానిని ఉపయోగించుకుని యువత ఉద్యోగాలు సాధించడం అభినందనీయం. దేశవ్యాప్తంగా 700 జిల్లాల్లో పీఎం విశ్వకర్మ శిక్షణపై సర్వే చేస్తే జమ్మూకశ్మీర్‌లోని బడ్గావ్ మొదటి స్థానంలో, పీఎం లంక శిక్షణ కేంద్రం రెండోస్థానంలో నిలిచాయి. అభివృద్ధిలో ఈ గ్రామం రాష్ట్ర స్థాయిలో ముందుండాలి' అని కేంద్రమంత్రి పేర్కొన్నారు. అలల కోతకు కొబ్బరితోటలు కొట్టుకుపోకుండా ఇక్కడ రూ.13.75 కోట్లతో రక్షణ గోడ నిర్మిస్తున్నామని, సంక్రాంతికి పనులు పూర్తవుతాయని ఆమె హామీ ఇచ్చారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఉన్నందుకే ఈ అభివృద్ధి సాధ్యమవుతోందని అన్నారు. కేంద్ర సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు, ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డ్ గ్రహీత వాకా లక్ష్మీ ప్రాజ్ఞిక

## ఒంగోలుకు చెందిన రామ్‌నాథ్, ప్రవీణల ద్వితీయ పుత్రిక





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 29)**

ఒంగోలుకు చెందిన రామ్‌నాథ్, ప్రవీణల ద్వితీయ పుత్రిక వాకా లక్ష్మీ ప్రాజ్ఞిక. తండ్రి ఒంగోలులోనే తన విద్యాభ్యాసం పూర్తిచేశారు. ఆయన పివిఆర్ మున్సిపల్ హైస్కూల్, ఏకేవీకే జూనియర్ కాలేజీ, సిఎస్ఆర్ శర్మ కాలేజీలో చదివారు. ప్రవీణ ఒంగోలులోని ఆదిత్య పబ్లిక్ స్కూల్, నాగార్జున జూనియర్ కాలేజీ, ఏకేవీకే జూనియర్ కాలేజీ, సిఆర్ రెడ్డి కళాశాలలో విద్యను అభ్యసించారు. ఉద్యోగ పరంగా వీరు సూరత్, గుజరాత్‌లో స్థిరపడ్డారు. 26 డిసెంబర్ 2025న ఢిల్లీలో జరిగిన ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డ్, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అందుకున్నది. ఈ సందర్భంగా ప్రధాని మోదీతో మాట్లాడే అవకాశం కూడా పొందింది. ప్రధాని మోదీ అందరినీ అభినందించి వారితో సరదాగా మాట్లాడి వారిని భవిష్యత్తులో ఇంకా ఎన్నో విజయాలు సాధించేందుకు ఉత్తేజపరిచారు. సెర్బియాలో జరిగిన వరల్డ్ స్కూల్ చెస్ ఛాంపియన్షిప్ 2025, అండర్ 7 గర్ల్ విభాగంలో 9/9 పాయింట్స్ సాధించి ఇండియా కి ఏకైక స్వర్ణ పతకం సాధించింది. 2023 నుండి ఇప్పటికీ 4 సార్లు స్టేట్ ఛాంపియన్షిప్,




జాతీయ స్థాయిలో కాంస్య పతకం సాధించి, రాష్ట్ర స్థాయిలో తన ప్రతిభను చాటింది. ప్రాజ్ఞిక తన అక్క వరేణ్య నీ చూసి చదరంగం ఆడడం మొదలు పెట్టింది. వరేణ్య కూడా రాష్ట్రీయ స్థాయిలో చదరంగా క్రీడాకారిణి. ఇద్దరు కలిసి ఇప్పటి వరకు 230 ట్రోఫీలు సాధించారు. ఇద్దరు కూడా రాష్ట్రీయ క్రీడా విభాగం అందించే స్కాలర్షిప్ అందుకుంటున్నారు.




# గ్రామ, మండల స్థాయిలోనూ 300 రకాల ప్రభుత్వ సేవలు ప్రజలకు అందుతున్నాయి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, డిసెంబర్ 29)**

గ్రామ, మండల స్థాయిలోనూ 300 రకాల ప్రభుత్వ సేవలు ప్రజలకు అందుతున్నాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. పిజిఆర్ఎస్ కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. జిల్లా నలుమూలల నుంచి బాధితులు కలెక్టరేట్‌కు చేరుకుని మా సమస్యలు పరిష్కరించాలంటూ వినతి పత్రాల ద్వారా కలెక్టర్‌కు విన్నవించారు. 231 అర్జీలు నమోదు అయ్యాయి. తన పరిధిలోని వాటికి అక్కడికక్కడే ఆయన పరిష్కార మార్గం చూపారు. తక్షణమే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అర్జీదారులకు హామీ ఇచ్చారు. కొన్నిటిని పరిశీలన, మరికొన్నిటిని విచారించించాలని సంబంధిత అధికారులకు పురమాయించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి ముందుగా మండల స్థాయిలో తహసిల్దార్ కు అర్జీలు ఇవ్వాలని కలెక్టర్ చెప్పారు. నిర్ణయిత గడువులోగా అక్కడ పరిష్కారం కానిపక్షంలో ఆర్డీవో కార్యాలయంలో తమ విన్నపాలను విన్నవించుకోవచ్చున్నారు. అక్కడ తమకు న్యాయం జరగకపోతే తదుపరి కలెక్టర్ కార్యాలయానికి రావచ్చున్నారు. ఈ క్రమాన్ని ప్రజలకు వివరించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను మండల స్థాయిలో అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి తక్షణమే న్యాయం చేయాలన్నారు. విధి నిర్వహణలో అధికారులు నిర్లిప్తంగా ఉండరాదన్నారు. చిత్తశుద్ధితో పనిచేయాలని అధికారులకు మార్గనిర్దేశం చేశారు. మండల స్థాయిలోనే ప్రభుత్వ సేవలన్ని ప్రజలకు అందుతున్నాయనే విషయాలను వివరించాలన్నారు. ప్రజలకు అవగాహన కల్పించేలా రూపొందించిన ప్రచార బోర్డులను కలెక్టర్ పరిశీలించారు. ఆర్డీవో కార్యాలయాలు, తహసిల్దార్ కార్యాలయాలు, ఎంపీడీవోల కార్యాలయాలలో ఈ బోర్డులను ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రజలు అవగాహన పొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, డిఆర్ఓ జి గంగాధర్‌గౌడ్, ఉప కలెక్టర్ లవన్న, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## ప్రజల ఆరోగ్యంతో వ్యాపారమా...!

## చేపలకు మేతగా చికెన్ వ్యర్థాలు

ప్రజల ప్రాణాలతో చేపల చెరువుల వ్యాపారుల చెలగాటం
బహిరంగంగా చికెన్ దుకాణాల నుండి వ్యర్థాల సేకరణ
పట్టించుకోని సంబంధిత అధికారులు

4

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు | తెలుగు దినపత్రిక
ప్రకాశం

# ప్రజల్లో విశ్వాసం పెరిగే విధంగా మెరుగైన సేవలు అందించాలి




ప్రకాశం పోలీసు మరింత సమర్ధవంతగా విధులు నిర్వహించేలా కార్యాచరణ
మహిళలు, పిల్లలు, వృద్దులు భద్రత పెంపొందించే దిశగా అడుగులు
అసాంఘిక కార్యకలాలు, అరాచక శక్తులపై ఉక్కుపాదం మోపుతాం
జనవరి 2025 నుండి డిసెంబర్ 29 తేదీ వరకు
క్షేత్రస్థాయిలో తీసుకున్న నిర్ణయాలు జిల్లాకు మంచి సత్ఫలితాలు ఇచ్చాయి
వార్షిక నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 29)

జిల్లాలోని పోలీసు అధికారులతో ఒంగోలు సమీపంలోని రైజ్ కాలేజీలో వార్షిక నేర సమీక్షా సమావేశాన్ని జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, గౌరవ 7వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్ట్ జడ్జి టి.రాజా వెంకటాద్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 2025వ సంవత్సరానికి సంబంధించి జనవరి నుండి డిసెంబర్ నెల వరకు జిల్లావ్యాప్తంగా నమోదు కాబడిన దొంగతనాలు, దోపిడీ, ఆస్తి నేరాలు, చీటింగ్, పోక్సో, మహిళా సంబంధిత నేరాలు, మిస్సింగ్ కేసులు, ఎస్సి, ఎస్టి యాక్ట్ కేసులు, ఎన్డిపిఎస్ యాక్ట్ కేసులు, రోడ్డు ప్రమాదాలు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, మోటార్ వెహికల్ యాక్ట్ కేసులు, ఓపెన్ డ్రింకింగ్ వంటి మొదలగు కేసులపై జిల్లా ఎస్పీ గారు సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేరాల నియంత్రణపై ద ృష్టి పెట్టడంతో పాటు కేసులను సత్వరం దర్యాప్తు చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. కేసులలో ప్రజలకు సత్వరమే న్యాయం జరిగేలా సంబంధిత చట్టాలు పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానం విస్త ృతంగా వినియోగించుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో పోలీసులు, రెవెన్యూ అధికారులు సమిష్టిగా పని చేయాలన్నారు. పైకి సివిల్ వివాదాలుగా కనిపిస్తున్నప్పటికీ నేరాలకు ఆస్కారం ఉన్న కేసులపై




పోలీసులు, రెవెన్యూ అధికారులు మరింత ద ృష్టి సారించి,భాదితులకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రకాశం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ నేరాల తీరును విశ్లేషించడం ద్వారా, నేర నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, వాటికి అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో సిబ్బంది పనితీరు సంతృప్తికరంగా ఉందని, మరింత సమర్థవంతంగా పని చేస్తూ ముందడుగు వేయాలని సూచించారు. సాంకేతికత ఆధారిత పోలీసింగ్‌తో జిల్లాలో నేరాలు గణనీయంగా కొంత వరకు తగ్గాయన్నారు. మహిళా సంబంధిత నేరాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని, అదేవిధంగా జిల్లాలో గంజాయి అక్రమ రవాణా, విక్రయం, వినియోగాన్ని పూర్తిగా అరికట్టడానికి క ృషి చేస్తున్నామని తెలిపారు. జిల్లాను నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ఇతర శాఖల జిల్లా ఉన్నతాధికారులను సమన్వయ చేసుకుంటూ పని చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లాలో నేరాల నియంత్రణపై ప్రత్యేక కార్యచరణతో ప్రణాళికా బద్ధమైన చర్యలు తీసుకుంటూ, ప్రతి ఒక్క పోలీస్ అధికారి సమన్వయంతో పనిచేసి, జిల్లాలో ప్రశాంతమైన వాతావరణాన్ని నెలకొల్పేలా క ృషి చేయాలని తెలిపారు. 2024సంవత్సరంలోని కేసులు నమోదు 2025 తో పోలిస్తే తక్కువ కేసులు నమోదు. శారీరిక నేరాలు, ప్రాపర్టీ నేరాలు, క్రైమ్ ఎగైనెస్ట్ వుమన్, రోడ్ ఆక్సిడెంట్, కేసులు 2024తో పోలిస్తే 2025 లో తక్కువ కేసులు నమోదు. డయల్ 112 వెంటనే స్పందించటం జరిగింది. సమీక్షా కాలంలో నేరాలు తగ్గగా, ప్రజలను సైబర్ నేరాల బారిన పడకుండా, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. జిల్లాలో గంజాయిపై నిఘా పెంచడం జరిగిందన్నారు. గ్రామాల్లో ప్రజలకు పోలీసింగ్‌ను మరింత చేరువ చేసేందుకు 'పల్లె నిద్ర' కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోందన్నారు. గ్రామస్థుల సమస్యలు తెలుసుకుంటూ ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు క ృషి చేయడం ద్వారా జరగబోయే నేరాలను జరగకుండా చూడవచ్చన్నారు. జిల్లాలోని పోలీస్ అధికారులకు ఒంగోలు గౌరవ 7వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్ట్ జడ్జి టి రాజా వెంకటాద్రి, కొత్త చట్టాలు గురించి, సైబర్ నేరాలు, ప్రాపర్టీ నేరాలలో సాక్షాలను ఏ విధంగా సేకరించటం, రిలేటింగ్ టు ఇన్వెస్టిగేషన్ గురించి, బాధితుల నుంచి వచ్చే ఫిర్యాదులను స్వీకరణ గురించి, కేసును ఏ విధంగా నమోదు చేయాలి, నిందితులకు శిక్షలు పడే విధంగా పలు విషయాల పై అవగాహనా కల్పించి వారికున్న సందేహాలను నివృత్తి చేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ఎల్లప్పుడు గుర్తింపు లభిస్తుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

కీలక కేసులు త్వరితగతిన ఛేదించడం, ముఖ్యమైన కేసులలో శిక్షలు పడ్డటం, పెండింగులో ఉన్న కేసులను తగ్గించడం, వార్షిక ఫైరింగ్‌లో ప్రతిభ కనపర్చిన, తదితర విధులలో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులను, సిబ్బందిని అభినందించి ప్రశంసా పత్రాలను, రివార్డ్స్ అందజేసిన జిల్లా ఎస్పీ అందచేశారు. ఈ నేర సమీక్ష సమావేశంలో ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, దర్శి డిఎస్పీ లక్ష్మీనారాయణ, మార్కాపురం డిఎస్పీ యు నాగరాజు, కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, (తరువాయి 4లో...)

## ఆర్‌ఓ ప్లాంట్‌ను ప్రారంభించిన జిల్లా రిజిస్ట్రార్, జడ్పీ సిఈఓ



జిల్లా రిజిస్ట్రార్ సూచనలతో ప్రభుత్వ ఎస్సీ బాలికల హాస్టల్‌ను
దత్తత తీసుకున్న పొదిలి సబ్ రిజిస్ట్రార్ వి నీరజ
గత వారంలో హాస్టల్ పరిశీలించి ప్రధాన సమస్య తెలుసుకున్న వైనం
మంచినీటి సమస్య పరిష్కారానికి ఆర్‌ఓ ప్లాంట్ ఏర్పాటు
కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థినులు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, డిసెంబర్ 29)

పొదిలి ప్రభుత్వ ఎస్సీ బాలికల హాస్టల్ నందు సోమవారం సాయంత్రం పొదిలి సబ్ రిజిస్ట్రార్ వి నీరజ తన స్వంత నిధులతో ఏర్పాటు చేసిన ఆర్‌ఓ ప్లాంట్‌ను జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు, జడ్పీ సీఈఓ చిరంజీవిలు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా రిజిస్ట్రార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ పి4 కార్యక్రమంలో భాగంగా ప్రతి అధికారి వారి వారి ప్రాంతాల్లో ఏదైన ఒక ప్రభుత్వ హాస్టల్‌ను దత్తత తీసుకుని వారికి కావాల్సిన కనీస వసతులు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారన్నారు. ఆయన ఆదేశాల మేరకు తన సూచనలతో పొదిలి సబ్ రిజిస్ట్రార్ వి నీరజ గత వారం రోజుల క్రితం విశ్వనాధపురంలోని ఎస్సీ బాలికల వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థినులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారికి తాగేందుకు మంచినీరు అవసరమని గుర్తించారు. వెంటనే ఆమె తన స్వంత నిధులతో హాస్టల్ నందు ఆర్‌ఓ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పొదిలి సబ్ రిజిస్ట్రార్ వి నీరజ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాలు, తమ జిల్లా రిజిస్ట్రార్ సూచనల మేరకు ఎస్సీ బాలికల వసతి గృహాన్ని తాను దత్తతకు తీసుకోవడం జరిగిందన్నారు. ప్రధానంగా వారు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను తీర్చేందుకు ఆర్‌ఓ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ వసతి గృహంలో సుమారు 73 మంది విద్యార్థినులు ఉంటున్నట్లు తెలిపారు. వారికి అవసరమైన ప్రతి సౌకర్యాలను తాను అందజేస్తానని తెలిపారు. అనంతరం వసతి గృహంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థినులకు జిల్లా రిజిస్ట్రార్, జడ్పీ సీఈఓ తో కలిసి ఆల్ ఇన్ ఒన్ పుస్తకాలను అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డన్ సిహెచ్ స్వర్ణలత, విద్యార్థినులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. (తరువాయి 4లో...)

## అవినాష్ పై దాడి కి నిరసనగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

దుకాణాలు మూసివేసి సంపూర్ణ బంద్‌కి సహకరించిన వ్యాపారస్తులు
ర్యాలీకి ముందుగానే ఎస్ఐను విఆర్ కు పంపినట్లు తెలిపిన సిఐ రాజేష్‌కుమార్




(షణ్ముఖ వెలుగు, పొదిలి, డిసెంబర్ 29)

పొదిలి పట్టణంలో ఎరువుల వ్యాపారి యాదల కోటేశ్వరావు, అవినాష్ ల పై ఎస్ఐ దాడికి నిరసనగా పొదిలి పట్టణంలో సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పొదిలి పట్టణంలోని ప్రజలు, ఆర్యవైశ్యులు, మహిళలు, వ్యాపారస్తులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జిల్లా ఆర్యవైశ్య నాయకులు అందరూ పాల్గొని ర్యాలీ నిర్వహించారు. వ్యాపారస్తులు అందరూ సహకరించి దుకాణాలు సంపూర్ణంగా బంద్ చేశారు. మాకు న్యాయం కావాలి అంటూ వీధులు నినాదాలతో హెూరెత్తించారు. రాష్ట్ర నాయకులు మద్దతు తెలిపారు. జిల్లా నలుమూలల నుండి సంఘం నాయకులు తరలివచ్చారు. ర్యాలీ ప్రారంభానికి ముందుగా పొదిలి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రాజేష్‌కుమార్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్ఐ ను (తరువాయి 4లో...)

## రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా రెవెన్యూ క్లీనిక్ ఏర్పాటు






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 29)

రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా రెవెన్యూ క్లినిక్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ పి రాజాబాబు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్ కార్యాలయంలోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( మీకోసం)లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లీనిక్‌ను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ రెవెన్యూ క్లీనిక్‌లో ప్రత్యేకంగా ఐదు కౌంటర్లు ఏర్పాటు చేసి అవసరమైన సిబ్బందిని నియమించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 'మీకోసం' లో ఎక్కువ ఫిర్యాదులు రెవెన్యూ సమస్యలపై వస్తున్నాయని, అందువల్ల వాటి పరిష్కారానికి ప్రత్యేకంగా ఈ రెవెన్యూ క్లినిక్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇందులో రెవెన్యూ సమస్య మూలం కనుగొనడంతోపాటు దానికి వెంటనే పరిష్కారం చూపుతామన్నారు. ముందుగా జిల్లా స్దాయిలో ఒక నెలరోజులపాటు నిర్వహించిన అనంతరం డివిజన్ స్దాయిలో ఈ క్లినిక్ లను నిర్వహిస్తామని తెలిపారు. చివరిగా మండల స్దాయిలో నిర్వహిస్తామన్నారు. రెవెన్యూ సంబంధిత సమస్యలను రెవెన్యూ క్లినిక్ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని ప్రజలకు ఆయన సూచించారు.

ఇదీ క్రమం... రిసెప్షన్ : ముందుగా అర్జీని స్వీకరించేందుకు ఒక రిసెప్షన్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. తహసిల్దార్ స్థాయి అధికారి ఇందులో ఉంటారు. అర్జీని స్వీకరించి సంబంధిత రెవెన్యూ కౌంటర్ వద్దకు అర్జీదారుని పంపిస్తారు. కౌంటర్ 1 : ఆర్.ఓ.ఆర్, పట్టాదారు పాస్ పుస్తకాలు, రిజర్వు ఫారెస్ట్ భూములకు సంబంధించిన సమస్యలను ఈ టేబుల్ వద్దకు తీసుకువెళ్లేలా ఏర్పాట్లు చేశారు. కౌంటర్ 2 : వెబ్ ల్యాండ్ నందు కొత్తగా సర్వేనెంబర్ నమోదు సమస్యలు, భూమి వివరణ మార్పులు, విస్తీర్ణంలో మార్పుల సమస్యలను ఈ టేబుల్ వద్దకు తీసుకువెళ్తారు. కౌంటర్ 3 : చుక్కల భూములు, 22(ఏ)(1) తొలగింపు, ఇంటి నివేశన స్థలములు, అసైన్మెంట్ భూముల సమస్యలను ఈ టేబుల్ లోని అధికారులు పరిశీలిస్తారు. కౌంటర్ 4 : రీ సర్వే సమస్యలు, జాయింట్ ఎల్పీఎం, ఇతర సర్వే సంబంధిత సమస్యలను పరిశీలించేలా ఈ టేబుల్ ఏర్పాటు చేశారు. కౌంటర్ 5 : ఇతర భూసంబంధిత సమస్యలు ఏమైనా ఉంటే ఈ టేబుల్ వద్దకు తీసుకువెళ్లేలా ఏర్పాట్లు చేశారు. ఆయా సమస్యలను పరిష్కరించేందుకు మూడు రెవెన్యూ డివిజన్ల అధికారులతోనూ తహసిల్దార్లు కూడా ఈ క్లీనిక్‌లో అందుబాటులో ఉంటారు. సంబంధిత ఆర్డీవోలు వీటిని పరిశీలిస్తారన్నారు. (తరువాయి 4లో...)

## 25వ డివిజన్‌లో సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 29)

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు ఆదేశాల మేరకు 25వ డివిజన్లో పరిశీలించి సమస్యలు తెలుసుకున్న ఒంగోలు నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండారు మదన్, పాల్గొన్న డిప్యూటీ మేయర్ వేమూరి బుజ్జి, అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర కమిటీ సభ్యులు క్లస్టర్ ఇంచార్జి పల్లపోతు వెంకటేశ్వర్లు, 25వ డివిజన్ అధ్యక్షులు పులివర్తి అజయ్ కుమార్, బూత్ ఇన్‌ఛార్జిలు తిరునల్వేలి కన్నయ్య, నంద్యాల వినోద్, పబ్బిశెట్టి సురేష్, 145 బూత్ ఇన్చార్జి, ఒంగోలు నగర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి శిఖాకొల్లి సత్యనారాయణ, డివిజన్ సెక్రెటరీ పబ్బిశెట్టి భాస్కర్, మున్సిపల్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## కంభంలో మళ్ళీ ఫ్లెక్సీ వివాదం

### ఫ్లెక్సీని బ్లేడుతో కోసిన గుర్తుతెలియని వ్యక్తులు

### ఫ్లెక్సీని కోసిన వారి పై చర్యలు తీసుకోవాలి

### ఎన్ఆర్ఐ రఫీ




(షణ్ముఖ వెలుగు, కంభం, డిసెంబర్ 29)

కంభం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్ఆర్ఐ సభ్యులు రఫీ ఫ్లెక్సీ విషయంలో కంభం పోలీసులకు ఫిర్యాదు చేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపిన వివరాల ప్రకారం క్రిస్మస్, నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షలతో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి ఫోటోలతో శీలం వీధిలో ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. రోడ్డు అడ్డులేకుండా ఒక పక్కన ఫ్లెక్సీ పెట్టి పార్టీ పైన మా అభిమానాన్ని చాటుకున్నామని, ఇంతలో తెల్లవారుజామున ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు మా ఫ్లెక్సీని బ్లేడుతో కోశారని, ఇలాంటి వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. న్యాయస్థానం పై గౌరవంతో పోలీసులకు ఫిర్యాదు చేశామని, వెంటనే పోలీసు అధికారులు విచారణ చేపట్టి నిందితులను పెట్టుకొని కఠిన శిక్షపడేలా చెయ్యాలని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు. వెంటనే స్పందించిన పోలీసు అధికారులు అక్కడ ఉండే సీసీ కెమెరాలలో ఆధారాలు సేకరించి నిందితులను పట్టుకొని కేసు నమోదు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కంభం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంఎస్ఎంఈ ఇండస్ట్రియల్ పార్క్‌ను సందర్శించిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, డిసెంబర్ 29)

మండలంలోని మేకలవారిపల్లి టోల్ ప్లాజా సమీపంలో ఉన్న ఎంఎస్ఎంఈ ఇండస్ట్రియల్ పార్క్‌ను సోమవారం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా పార్క్‌లో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించిన ఎమ్మెల్యే, అధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. పరిశ్రమల ఏర్పాటు వేగవంతం చేసి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని, పరిశ్రమదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ప్రాంత అభివృద్ధిలో ఎంఎస్ఎంఈ పార్క్ కీలక పాత్ర పోషిస్తుందని, దీనివల్ల తర్లుపాడు మండలంతో పాటు మార్కాపురం నియోజకవర్గానికి ఆర్థికంగా లాభం చేకూరుతుందని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజల్లో విశ్వాసం పెరిగే విధంగా మెరుగైన సేవలు అందించాలి






మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ రమణ కుమార్, డిటిసి డిఎస్పీ జి గురునాథబాబు, ఏఆర్ డిఎస్పీ కె శ్రీనివాసరావు, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ వై ప్రశాంతి కుమారి, జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ యం అజయ్ కుమార్, కనిగిరి ఏజెసిజె కోర్ట్, ఏపిపి రఘునాధరావు, ఒంగోలు ఎక్సైజ్ కోర్టు ఏపిపి కె శ్రావణ్ కుమార్, స్పెషల్ పిపిలు, సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, జిల్లాలోని అడిషనల్ పిపిలు, సిబ్బంది పాల్గొన్నారు.

## అవినాష్ పై దాడి కి నిరసనగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యలో భారీ ర్యాలీ











విఆర్‌కు పంపినట్లు స్పష్టం చేశారు. అయినా ర్యాలీ మాత్రం రద్దు చేసుకునేందుకు నాయకులు ససేమిరా అంగీకరించలేదు. అమ్మవారిశాల నుంచి బయలుదేరి పెద్ద బస్టాండ్ వద్ద ప్లకార్డులతో నిరసన తెలిపారు. అర్ధగంటకు పైగా ట్రాఫిక్ నిలిచిపోయింది. తొలుత మండల రెవిన్యూ అధికారి కార్యాలయం వద్దకు ర్యాలీ వెళ్ళి డిప్యూటీ తహసీల్దార్ సాజిద కు వినతి పత్రం అందచేశారు. మహిళలు సైతం ముందుకు వచ్చి ర్యాలీలో పాల్గొని నినాదాలు చేశారు. తరువాత అందరు వాహనాల్లో బయలుదేరి ఒంగోలు వెళ్ళి ప్రకాశం భవన్ లోని గ్రీవెన్స్‌లో జిల్లా కలెక్టర్ రాజబాబు, ఎస్పీ హర్షవర్ధన్ రాజుకి వినతి పత్రం అందచేసి ఎస్ఐ పై చర్యలు తీసుకోవాలని తెలిపారు. అయితే ఎస్పీ మాట్లాడుతూ ఈ పాటికే తాము ఎస్ఐను విఆర్‌కు పంపడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బొగ్గవరపు సుబ్బారావు, పల్లపోతు వెంకటేశ్వర్లు, వాసవి సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు పెనుగొండ శ్రీనివాసులు, గౌరవ సలహాదారులు జలదంకి వెంకటకృష్ణారావు, ప్రధాన కార్యదర్శి ముప్వల శ్రీను, కోశాధికారి రావికింది నరసింహారావు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గునుపూడి భాస్కర్, మోదుకూరి శ్రీను, మెంబర్షిప్ కమిటీ చైర్మన్ సింగంశెట్టి మల్లి, గునుపూడి మధుసూదన్, గునుపూడి చెంచు సుబ్బారావు (జీసి)తో పాటు ఆర్యవైశ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### ఆర్యవైశ్యులకు టీడీపి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది

### ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్

పొదిలి పట్టణంలో ఎరువుల వ్యాపారి యాదల కోటేశ్వరావు, అవినాష్‌ల పై ఎస్ఐ దాడి గురించి తెలుసుకున్న ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్ సోమవారం రాత్రి పొదిలికి చేరుకున్నారు. ఆయన వెళ్ళి బాధితులు యదాల కుటుంబ సభ్యులను వారి స్వగృహంలో పరామర్శించారు. దాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ యదాల కుటుంబ సభ్యుల పై దాడి గురించి తెలియగానే వెంటనే పూర్తి వివరాలు జిల్లా కమిటీ ద్వారా, స్థానిక నాయకులు గునుపూడి భాస్కర్ ద్వారా తెలుసుకొని స్థానిక ఎమ్మెల్యే, జిల్లా అధ్యక్షుడితో మాట్లాడం జరిగిందన్నారు. తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, లోకేష్, హోం మంత్రికి తెలియజేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి వెంటనే స్పందించి హోం మంత్రికి సూచనలు చేశారు. 26వ తేదీన అధికారులకు సూచనలు చేశారు. ఈ విషయాన్ని వారి కుటుంబంకి తెలియజేయాడానికి ప్రభుత్వం తరుపున ప్రతినిధిగా ఇక్కడకు రావడం జరిగిందన్నారు. ఈ ప్రభుత్వం మంచి ప్రభుత్వం అని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ఆర్యవైశ్యులు, వ్యాపారస్తులకు అండగా ఉంటుందని తెలిపారు.

## ప్రజల ఆరోగ్యంతో వ్యాపారమా...!





(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, డిసెంబర్ 29)

మండలంలోని రామతీర్థం డ్యామ్ కు పరిసర ప్రాంతాలలో ఉన్నటువంటి చేపల చెరువులకు పెంపకం దారులు తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు సాధించాలన్న ఉద్దేశంతో చేపల చెరువుల యజమానులు ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. చికెన్ దుకాణాల నుండి కోడి పేగులు, కోడి ఈకలు, కుల్లిన మాంసం చేపలకు ఆహారంగా వేస్తున్నారు. ప్రజల ఆరోగ్యంతో పాటు పర్యావరణానికి ముంపు వాటిల్లుతున్నా అధికారులు మాత్రం మాముళ్ల మత్తులో చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. మండలంలోని బక్కిరెడ్డి పాలెం,నిప్పట్లపాడు ఊబచత్తపాలెం,గ్రామాల్లోని కొందరు చేపల పెంపకదారులు సంప్రదాయ మేతను వేయడం వల్ల నెలకు ఎకరాకు రూ.25 వేల మేర ఖర్చు అవుతుంది. ఈ ఖర్చును తగ్గించుకునేందుకు కొందరు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా చేపలకు కోళ్ల మాంసం వ్యర్థాలను మేతగా వేస్తున్నారు. పట్టపగలే ఆటోలు, వ్యాన్‌లలో కోళ్ల మాంసం వ్యర్థాలను, ఒంగోలు, చీమకుర్తి, మర్రిచెట్లపాలెం నుంచి చేపల చెరువులకు తరలించి చేపలకు మేతగా వేస్తున్నారు. దీని పై సంబంధిత అధికారులు దృష్టి సారించి తగిన చర్యలు తీసుకొని ప్రజలను రోగాల బారి నుండి కాపాడాలని కోరుచున్నారు.

## రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా రెవెన్యూ క్లీనిక్ ఏర్పాటు




## ఆర్ఓ ప్లాంట్‌ను ప్రారంభించిన జిల్లా రిజిస్ట్రార్, జడ్పీ సిఈఓ





## ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు ప్రజలకు బ్యాంకు రుణాలు మంజూరు చేయాలి

### జిల్లా కలెక్టర్ పి రాజబాబు






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 29)

జిల్లాలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు ప్రజలకు బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ పి రాజబాబు బ్యాంకర్లను లనుఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టర్స్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాస్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయఅనుబంధ రంగాలలో లక్ష్యాల మేరకు రుణాలు మంజూరు చేయాలని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక ఇంటికి ఒక పారిశ్రామిక వేత్తను తయారు చేయని లక్ష్యంగా ప్రభుత్వంపని చేస్తుందని ఆయన చెప్పారు. బ్యాంకర్లు అర్హులైన లబ్ధిదారు లందరికీ బ్యాంకు రుణాలు అందజేయాలని ఆయన సూచించారు. జిల్లాలో వ్యవసాయ అనుబంధ రంగాలలో 25వేల45 కోట్ల రూపాయల రుణాలు మంజూరు లక్ష్యంకాగా ఇప్పటి వరకు 16వేల505 కోట్ల రూపాయల రుణాలను బ్యాంకర్లు మంజూరు చేసారని నూరు శాతంరుణాలు మంజూరుచేసి లక్ష్యాల నుసాధించాలని ఆయన బ్యాంకర్లకు చెప్పారు. బ్యాంకు రుణాలు మంజూరు చేయడానికి లబ్ధిదారు లతో బ్యాంకర్లతో కలిపి వర్క్ షాప్ లను ఏర్పాటుచేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. జిల్లాలో పశుసంవర్ధక శాఖ ద్వారా పాడి గేదెల రుణాల మంజూరు కొరకు బ్యాంకర్లు పంపడం జరిగిందని బ్యాంకర్లు రుణాలు ఇవ్వడం లేదనిప్రజల నుండి ఫిర్యాదులు వస్తున్నాయని బ్యాంకర్లు స్పందించి వెంటనే పాడి గేదెల రుణాలను మంజూరు చేయాలని ఆయన చెప్పారు. జిల్లాలో అర్హత గలలబ్ధిదారుల కు పాడిగేదెల కొను గోలుపథకం క్రింద రుణాలు మంజూరు చేయాలని ఆయన బ్యాంకర్లకు చెప్పారు. జిల్లాలో పీ.ఎం.ఇ.జీ.పి పథకం క్రింద పరిశ్రమల స్థాపన కొరకు 102 దరఖాస్తులు పరిశ్రమ శాఖ నుండి రుణాల మంజూరు కొరకు బ్యాంకులకు పంపించ దంజరిగిందని పరిశీ లించి వెంటనే మంజూ రు చేయాలని బ్యాంకర్ల ను కలెక్టర్ ఆదేశించా రు. జిల్లాలో అగ్రికల్చర్ డిప్లమో మరియు ఇంజనీరింగ్ పట్టభద్రు లకు శిక్షణ ఇచ్చి అగ్రి బిజినెస్ కొరకు రుణాలు మంజూరు చేయడం జరుగు తుందని అర్హత గలవారందరూ దరఖాస్తుచేసుకోవచ్చు ని కలెక్టర్ చెప్పారు. ప్రకాశంజిల్లాలో ఎక్కువ ప్రాంతం ఫ్లోరైడ్ ప్రభావం ఉందని ప్రజలు త్రాగునీటికి ఇబ్బంది పడుతున్నారని సామాజిక బాధ్యతతో బ్యాంకర్లు సహాయ కార్యక్రమాలు చేపట్టా లని కలెక్టర్ అన్నారు. వన్ ఇన్స్టిట్యూషన్ వన్ ఆఫీసర్ అనే కార్యక్రమాన్ని జిల్లాలో చేపట్టడం జరిగిందని కలెక్టర్ అన్నారు. జిల్లాలోని ఎస్.సి,ఎస్. టి, బీ.సీ సంక్షేమ వసతి గృహాలు మరియు పాఠశాలల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పించ డానికి బ్యాంకర్లు సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఓబులేసు, జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీనివాసులు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి శ్రీనివాసరావు, పరిశ్రమలశాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాస రావు,లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రమేష్, ఆర్.బి.ఐ ఏ.జీ.ఎం రోహిత్ అగర్వాల్, నాబార్డ్ ఏ.జి.యం రవికుమార్, బ్యాంక్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ దశలో సరైన నిర్ణయాలే విజయవంతమైన భవిష్యత్తుకు పునాది

## కృష్ణ చైతన్య ఇన్‌స్టిట్యూట్‌లో ఘనంగా క్యాంపస్ విజిట్, కెరీర్ గైడెన్స్ కార్యక్రమం








(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిసెంబర్ 29)

కృష్ణ చైతన్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్, మార్కాపురంలో సోమవారం ఇంటర్మీడియట్ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన క్యాంపస్ విజిట్ , కెరీర్ గైడెన్స్ కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా, ప్రేరణాత్మకంగా, విజయవంతంగా జరిగింది. వివిధ ఇంటర్మీడియట్ కళాశాలల నుంచి వచ్చిన సుమారు 760 మందికి పైగా విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఇంజినీరింగ్ విద్య, భవిష్యత్ కెరీర్ అవకాశాలపై స్పష్టమైన అవగాహన పొందారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డా వి. కృష్ణ రెడ్డి అధ్యక్షత వహించారు. ప్రముఖ మానసిక నిపుణుడు, కెరీర్ కౌన్సిలర్ అభిషేక్ సింగంశెట్టి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మానసిక నిపుణుడు అభిషేక్ సింగంశెట్టి ప్రేరణాత్మక ప్రసంగం. ఈ సందర్భంగా అభిషేక్ సింగంశెట్టి మాట్లాడుతూ ఇంటర్మీడియట్ దశ విద్యార్థుల జీవితంలో అత్యంత కీలకమైన మలుపు అని పేర్కొన్నారు. ఈ దశలో తీసుకునే నిర్ణయాలే భవిష్యత్‌లో వారి విజయం లేదా విఫలతను నిర్ణయిస్తాయని స్పష్టం చేశారు. కెరీర్ ఎంపికలో కేవలం మార్కులు, ఇతరుల ఒత్తిడి లేదా ట్రెండ్స్‌ను మాత్రమే ఆధారంగా తీసుకోవద్దని, బదులుగా ఈ అంశాలను లోతుగా పరిశీలించాలని సూచించారు. నిజంగా నచ్చే రంగాన్ని ఎంచుకుంటేనే దీర్ఘకాలిక విజయానికి బాట వేస్తుందని తెలిపారు. ప్రతి విద్యార్థి ప్రత్యేక ప్రతిభ కలిగి ఉంటాడని, దానిని గుర్తించి అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.

భవిష్యత్ అవకాశాలు ప్రస్తుతం మాత్రమే కాకుండా రాబోయే 10%-%15 సంవత్సరాల్లో ఆ రంగానికి ఉన్న అవకాశాలను కూడా పరిశీలించాలన్నారు. మానసిక స్థైర్యం ఒత్తిడి, వైఫల్యాలను ఎదుర్కొనే ధైర్యం లేకపోతే విజయం సాధించడం కష్టమని చెప్పారు. క్రమశిక్షణ, భద్రత, అకడమిక్ మార్గదర్శనం అందించే సంస్థను ఎంచుకోవడం చాలా ముఖ్యమని తెలిపారు. పరీక్షల భయాన్ని ఎలా అధిగమించాలి, లక్ష్యాన్ని చిన్న చిన్న దశలుగా విభజించి ఎలా సాధించాలి అనే అంశాలపై విద్యార్థులకు స్పష్టమైన మార్గదర్శనం అందించారు. “తప్పులు చేయడం ఓటమి కాదు, వాటి నుంచి నేర్చుకోకపోవడమే నిజమైన ఓటమి” అని పేర్కొంటూ విద్యార్థులను ధైర్యంగా ముందుకు సాగాలని ప్రోత్సహించారు. అనంతరం విద్యార్థుల సందేహాలకు ప్రత్యక్షంగా సమాధానాలు ఇచ్చారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి కృష్ణరెడ్డి మాట్లాడుతూ కృష్ణ చైతన్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్, మార్కాపురం ఒక స్వయంప్రతిపత్తి ఇంజినీరింగ్ కళాశాలగా ఉన్నత విద్యా ప్రమాణాలతో ముందుకు సాగుతోందని తెలిపారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా రూపొందించిన పాఠ్యప్రణాళిక, సమయానుకూల సిలబస్ మార్పులు, ప్రాక్టికల్ ఆధారిత బోధన, నిరంతర మూల్యాంకన విధానాలు అమలు చేయగలుగుతున్నామని వివరించారు. అలాగే ఈ కళాశాల గుర్తింపు పొందిన సంస్థగా నాణ్యమైన విద్యను అందిస్తూ, విద్యార్థుల అకడమిక్ విజయంతో పాటు వారి వ్యక్తిత్వ వికాసానికి కూడా ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఆధునిక ల్యాబ్స్, అనుభవజ్ఞులైన అధ్యాపకులు, పరిశ్రమలతో అనుసంధానమైన శిక్షణా కార్యక్రమాలు, ప్లేస్‌మెంట్ ఫోకస్ ద్వారా విద్యార్థులను భవిష్యత్‌కు సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ క్యాంపస్ విజిట్ ద్వారా ఇంటర్మీడియట్ విద్యార్థులు ఇంజినీరింగ్ విద్యపై స్పష్టత పొందుతారని తెలిపారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ రంగనాయకులు మాట్లాడుతూ విద్యార్థులు కెరీర్ ఎంపికలో తొందరపడకుండా, ఆలోచనతో నిర్ణయం తీసుకోవాలని సూచించారు. విద్యతో పాటు నైతిక విలువలు, క్రమశిక్షణ కూడా జీవిత విజయంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. అనంతరం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రభాకర్ గారు మాట్లాడుతూ కృష్ణ చైతన్య ఇన్‌స్టిట్యూట్‌లో విద్యార్థుల భద్రత, క్రమశిక్షణ, సదుపాయాల నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. సురక్షితమైన, అనుకూలమైన విద్యా వాతావరణమే విద్యార్థుల విజయంలో కీలకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు కళాశాల యొక్క ఆధునిక ల్యాబ్స్, తరగతి గదులు, గ్రంథాలయం, హాస్టళ్లు, క్రీడా సదుపాయాలను ప్రత్యక్షంగా చూపించారు. అధ్యాపకులు విద్యార్థులకు పూర్తి వివరాలు అందించి వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమాన్ని ట్రైనింగ్ కోఆర్డినేటర్ డా. మనోహర్ సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహించారు. అధ్యాపకులు, సిబ్బంది సమిష్టి కృషితో కార్యక్రమం విజయవంతమైంది. ఈ క్యాంపస్ విజిట్ కార్యక్రమానికి తమ విద్యార్థులను పంపిన అన్ని ఇంటర్మీడియట్ కళాశాలల యాజమాన్యాలకు మరియు ప్రిన్సిపల్స్‌కు కళాశాల యాజమాన్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసింది. భవిష్యత్తులో కూడా ఇలాంటి విద్యా ప్రేరణాత్మక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే ఇంటూరి

### అధికారుల పనితీరు పై తీవ్ర ఆగ్రహం





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, డిసెంబర్ 29)

కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సోమవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రిటైర్డ్ ఉద్యోగి ఒకరు, సీటులో కూర్చుని దర్జాగా విధులు నిర్వహిస్తుండడాన్ని ఎమ్మెల్యే నాగేశ్వరరావు గమనించారు. ప్రైవేటు వ్యక్తి ఇక్కడ ఎలా పనిచేస్తున్నారు? ఎవరు పర్మిషన్ ఇచ్చారు? ఇంత జరుగుతుంటే మీరేం చేస్తున్నారు? ఏం తమాషా చేస్తున్నారా? అంటూ సబ్ రిజిస్ట్రార్ రామకోటయ్య పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి ప్రైవేటు వ్యక్తులు లోపలికి వస్తే ఊరుకునేది లేదని ఘాటుగా హెచ్చరించారు. రిజిస్ట్రేషన్ ఫీజు కాకుండా, అదనంగా ఏమైనా డబ్బులు వసూలు చేస్తున్నారా అని... అక్కడున్న పలువురిని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రశ్నించారు. తమ దగ్గరనుంచి అదనంగా డబ్బులు తీసుకుంటున్నారని ఈ సందర్భంగా పలువురు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. అనంతరం సబ్ రిజిస్ట్రార్, కార్యాలయ సిబ్బందితో ఎమ్మెల్యే ప్రత్యేకంగా మాట్లాడారు. రిజిస్ట్రేషన్ల కోసం వచ్చే వారి దగ్గర అదనంగా ఒక్క రూపాయి వసూలు చేసినా ఒప్పుకునేది లేదని హెచ్చరించారు. కార్యాలయ సిబ్బంది నిర్లక్ష్యం, అవినీతిపై ప్రజల నుంచి ఇటీవల ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని అన్నారు. ఇకనుంచైనా సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వహించాలని లేకుంటే చర్యలు తప్పవని ఎమ్మెల్యే నాగేశ్వరరావుని హెచ్చరించారు.

## సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, డిసెంబర్ 29)

కందుకూరు పట్టణం 3 వార్డు, నల్లమల్లివారితోటలో గల సచివాలయాన్ని శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించారు. సిబ్బంది ఏ ఏ విధులకు వెళ్లారో అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అందుతున్న సేవలు, పథకాల అమలు గురించి ఆరా తీశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ కే.అనూషతో కలిసి బృందావనం ప్రాంతంలో వీధులు, డ్రైనేజీ కాలవలను పరిశీలించారు. వీధుల్లో చెత్తను ఏరోజుకారోజు తొలగించాలని అధికారులకు సూచించారు. ఖాళీ ప్లాట్లలో అపరిశుభ్ర వాతావరణాన్ని గమనించారు. ప్లాట్ల యజమానులతో మాట్లాడి పిచ్చి మొక్కలు తొలగించాలని కమిషనర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బందితో పాటు పార్టీ నాయకులు చనమాల శ్రీధర్, శ్యామ్, యన్ లక్ష్మణరావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఆప్షన్ 3 గృహ గుత్తేదారులతో సమావేశం నిర్వహించిన హౌసింగ్ డిఈఈ భాలోజి నాయక్



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, డిసెంబర్ 29)

మాచర్ల మున్సిపాలిటీ క్రింద గత ప్రభుత్వ లేఔట్స్‌లో మంజూరు అయినా ఆప్షన్ 3 ఇళ్ల పై మాచర్ల మండల హౌసింగ్ కార్యాలయం లో సమావేశం నిర్వహించారు. పనులు ఆపివేసిన కాంట్రాక్టర్స్ ఇళ్ల పనులు మొదలు పెట్టాలని వీరికి 15 రోజులలో మొదలు పెట్టవలెను. లేనిచో వారి పై ప్రభుత్వ ఆదేశాల మేరకు చట్ట పరమైన చర్యలు తీసుకొనబడునని, ఆన్లైన్ నందు వత్యాసం ఉన్న నిర్మాణ దశలు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ మరియదాస్, వర్క్ ఇన్స్పెక్టర్స్ అలీ, కిన్నెర తేజ, కాంట్రాక్టర్స్, తదితరులు పాల్గొన్నారు.

## దుర్గి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ లింగా బ్రహ్మయ్యకు ఘన సత్కారం





(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, డిసెంబర్ 29)

దుర్గి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా సోమవారం బాధ్యతలు చేపట్టిన లింగా బ్రహ్మయ్యను ముటుకూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ ఎస్సి (మాదిగ) నాయకుల ఆధ్వర్యంలో సోమవారం దుర్గిలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు మర్యాద పూర్వకంగా కలిసి పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముటుకూరు గ్రామ తెలుగుదేశం పార్టీ ఎస్సీ నాయకులు, దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు, పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ ముటుకూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సౌమ్యుడు, విఆర్వోగా పని చేసి అందరూ మన్నులు పొందిన వ్యక్తి లింగా బ్రహ్మయ్య దుర్గి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టటం గర్వంగా ఉందన్నారు. రైతు కుటుంబం నుండి వచ్చిన వ్యక్తి, రైతుల సమస్యల పై పూర్తిగా అవగాహన కలిగిన వ్యక్తి బ్రహ్మయ్య అని ఈ పదవికి సంపూర్ణంగా న్యాయం చేస్తాడని, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ అంటే రైతులకు, వ్యాపారస్తులకు వారధిగా ఉంటూ వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ వ్యవస్థ సజావుగా పారదర్శకంగా జరిగేలా చూస్తాడని అన్నారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని కోరారు. అభినందనలు తెలియజేసిన వారిలో ముటుకూరు జడ్పీ హైస్కూల్ ఎస్ఎంసి కమిటీ చైర్మన్ కుక్కమూడి మరియదాసు,టిడిపి ఎస్సీ నాయకులు కుక్కమూడి దానియేలు, కుక్కమూడి ఏసోబు, కుక్కమూడి పెద్ద కోటేశ్వరరావు, కుక్కమూడి బద్రి, మాచర్ల వసంత్, మాచర్ల సామేలు, మాచర్ల దేవదానం, మాచర్ల లూకా, మాచర్ల యోహాను, తదితరులు ఉన్నారు.

## సముద్రంలో నాచు మొక్కల పెంపకం జిల్లాలో విస్తారంగా చేపట్టాలి

### కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్




(షణ్ముఖ వెలుగు, బాపట్ల, డిసెంబర్ 29)

సముద్రంలో నాచు మొక్కల పెంపకం జిల్లాల విస్తారంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. మత్స్యశాఖ జిల్లా స్థాయి కమిటీ సమావేశం సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగింది. మత్స్యకారులకు అదనపు ఆదాయం కల్పించే దిశగా ప్రభుత్వం నాచు మొక్కల పెంపకం ప్రాజెక్టును రాష్ట్రమంతా ప్రారంభిస్తోందని కలెక్టర్ చెప్పారు. తీర ప్రాంతాలలో మత్స్యకారులకు ఆదాయ వనరుగా మారుతుందన్నారు. దీంతో మత్స్యకారులకు అదనపు ఆదాయం లభిస్తుందన్నారు. యూనిట్ స్థాపనకు ప్రభుత్వమే నూరు శాతం రాయితీపై నిధులు కేటాయిస్తోందన్నారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన కింద 40శాతం రాయితీ కేంద్రం నుంచి లభిస్తుందన్నారు. మిగిలిన 60శాతం నిధులను గ్రీన్ క్లైమేట్ ఫండ్, అప్పడా ద్వారా లబ్ధిదారుడికి ఉచితంగా అందిస్తామని కలెక్టర్ చెప్పారు. తీర ప్రాంతంలోని లబ్ధిదారులు పరిపూర్ణంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో 50 యూనిట్లు స్థాపించాలని లక్ష్యాలను నిర్దేశించిందన్నారు. చిన్నగంజాం మండలం ఏటిమెగ గ్రామంలో లబ్ధిదారులకు ఈ పథకాన్ని వర్తింపజేయడానికి అధికారికంగా ఆమోదిస్తున్నట్లు చెప్పారు. ఒక్కొక్కరికి రూ.16 వేలు నగదు ఇస్తామని తెలిపారు. మత్స్యకారులు తక్షణమే యూనిట్లు ఏర్పాటు చేసుకుని ఆదాయం పొందాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో మత్స్యశాఖ జిల్లా అధికారి గాలి దేవుడు, డీఆర్ డీఏ పీడీ లవన్న, కమిటీలోని వివిధశాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం ఆటల పోటీల స్క్రీనింగ్




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 29)

ప్రకాశం జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ అనిల్ కుమార్ దాసరి ఆధ్వర్యంలో జోనల్ లెవెల్ ఎవరెస్ట్ బేస్ క్యాంప్ కు ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం ఆటల పోటీలు స్క్రీనింగ్ క్యాంపు జరిగింది. ఈ ఆటల పోటీల క్యాంపులో బాపట్ల నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు చెందిన సి డబ్ల్యూ ఎస్ ఎన్ క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దాదాపు 70 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరికి 100, 400,800 మీటర్ల పరుగు పందెం లాంగ్ జంప్ , షార్ట్ పుట్ క్రీడలు జరిగాయి. ఈ ఈ క్రీడాంశాలనుండి 9 మంది సి డబ్ల్యూ ఎస్ ఎన్ విద్యార్థులను సెలెక్ట్ చేసి కేంద్ర కార్యాలయానికి పంపడం జరిగినది. ఈ క్రీడాంశాలను మొదటగా 100 మీటర్ల పరుగు పందెంతో మొదలయ్యింది. ఈ పోటీని అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శ్రీ అనిల్ కుమార్ దాసరి జెండా ఊపి ప్రారంభించారు. తదనంతరం నిర్వహించిన సభలో అనిల్ కుమార్ దాసరి మాట్లాడుతూ ఇక్కడ పాల్గొన్న క్రీడాకారులందరూ యోధుల్లాంటి వారు అనే వీళ్ళందర్నీ చూస్తే చాలా సంతోషంగా ఉందనే చెబుతూ వాళ్ళ గెలుపుకై ఏం చేయాలన్న సమగ్ర శిక్ష తరపున చేస్తాను అని చెప్పారు వీళ్ళందర్నీ అన్ని క్రీడాంశాల్లో ఎంపికయిఎవరెస్టు శిఖరాన్ని ఎక్కి అక్కడ జెండా పార్టీ దిగ్విజయంగా వచ్చి మళ్ళీ ఇక్కడ విజయోత్సవ జరుపుకుందామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం నెల్లూరు బాపట్ల జిల్లాల సహిత విద్య సమన్వయకర్తలు నాగేంద్ర నాయక్, ప్రసాదరావు, జ్యోత్స్న పాల్గొన్నారు. వీరితో పాటు స్కూల్ అసిస్టెంట్ స్పెషల్ ఎడ్యుకేషన్, ఐఆర్పిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం మొత్తాన్ని కే శంకర్, సమగ్ర శిక్ష స్పోర్ట్స్ కన్సల్టెంట్ పర్యవేక్షించారు.



## మంత్రులు పయ్యావుల, నిమ్మలను కలిసిన ఎరిక్షన్‌బాబు



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, డిసెంబర్ 29)
విజయవాడలోని సచివాలయం సెక్రటేరియట్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫైనాన్స్ మంత్రి పయ్యావుల కేశవ్, ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుని యర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో కలసి పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ ముంపు గ్రామాల్లోని ఆర్ఆర్ ప్యాకేజ్, సుంకేసుల, కలనూతల, గ్రామాల్లో పెండింగ్ పేర్లు, కలనూతలలోని కొత్త కట్టడాల, పరిగణనలోకి తీసుకోవాలని వారికి అవార్డ్ పాస్ చేయాలని మంత్రిని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందిని తగిన చర్యలు తీసుకోవాడం జరిగింది. ఈ సందర్భంగా పెద్దారవీడు మండల మాజీ ఎంపిపి చంద్రగుంట్ల నాగేశ్వరావు, ఇండ్ల చిన్న వెంకటరెడ్డి (పున) పాల్గొన్నారు.

## విద్యుత్ మీటర్ రీడర్ల దీర్ఘకాలిక సమస్యల పరిష్కరించాలి

**కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా**





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 29)
విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న విద్యుత్ మీటర్ రీడర్ల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్ర సమితి పిలుపు ఒంగోలు నగరంలో ని మల్లయ్య లింగం భవనం నుండి కలెక్టరే ట్ వరకు ర్యాలీ నిర్వహించి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వ హించి అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం ఏఐటీయూసీ నగర కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ నేడు విద్యుత్ సంస్థ లో గృహాలకు వ్యాపార సంస్థలకు కూటమి ప్రభుత్వం స్మార్ట్ మీటర్, సోలార్ విద్యుత్ తీసుకొని రావటం వల్ల 20 సంవత్సరాలుగా విద్యుత్ లీడర్లుగా పనిచేస్తున్న కార్మికుల ఉపాధి దెబ్బతింటున్నదని వారి ఉపాధి దెబ్బ తినకుండా ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న పోస్టులను వీరి విద్య అర్హతను బట్టి వీరికి ఇవ్వాలని. కాంట్రాక్టు విధానం రద్దు పరచి ట్రెజరీ ద్వారా బ్యాంకుల ద్వారా వేతనాలు ఇచ్చేలా తగు చర్యలు తీసుకోవాలని ప్రతి నెల మొదటి వారంలోనే వేతనాలు అందిన తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటే శ్వర్లు మాట్లాడుతూ ప్రజలపై భారాలు మోపే సిమ్ కార్డు సిస్టం స్పాట్ మీటర్లు రద్దు చేయాలని. సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కాంట్రాక్టు విధానం రద్దు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ఈపీఎఫ్ ఈఎస్ఐ సౌక ర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్‌ని ఏఐటీయూ సి నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు . కలెక్టర్ సానుకూలంగా స్పందించి తమ పరిధి లోని సమస్యలు పరిష్కారంలోకి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు కుంచాల సిద్దయ్య, ప్రధాన కార్యదర్శి సయ్యద్ హుస్సేన్, నాగార్జున, మీటర్స్ పాల్గొన్నారు.

## టీడీపీ అధ్యక్షులు ఉగ్ర నరసింహారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన మార్కెట్ యార్డ్ చైర్మన్లు



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, డిసెంబర్ 29)
కనిగిరిలో ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులుగా నియమితులైన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డిని సోమవారం పలువురు మార్కెట్ యార్డు చైర్మన్లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో మార్కాపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, యర్రగొండపాలెం మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు, పొదిలి ఏఎంసి చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంసా, ఇంకా ఇతర చైర్మన్‌లు ఉన్నారు.

# ప్రజా ఉద్యమం ద్వారా ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకుందాం

**'గ్రామీణ ఉపాధి హామీ చట్టం' పథకం కాదు గ్రామీణ పేదల హక్కు**
**రాష్ట్రాల హక్కుల్ని లాక్కునేందుకే కేంద్ర ప్రభుత్వయత్నం**
**మారిన చట్టంతో గ్రామీణ జీవితం మరింత దుర్భరం**
**సిపిఎం రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు నేతలు ఉద్ఘాటన**

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 29)
ప్రజా ఉద్యమం ద్వారా మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకుందామని పలువురు నేతలు అభిప్రాయపడ్డారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రం నిర్వీర్యం చేస్తూ పార్లమెంట్ ఆమోదం పొందిన బిల్లును వ్యతిరేకిస్తూ సోమవారం సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు అధ్యక్షతన స్థానిక సుందరయ్య భవన్‌లో జరిగిన ఈ సదస్సులో రాజ్యాంగ విరుద్ధంగా అప్రజాస్వామిక పద్ధతిలో పార్లమెంట్‌లో ఏక పక్షంగా గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని విబిజిరామ్‌జిగా మారుస్తూ ఆమోదించిన తీరు పట్ల సిపిఎం, సిపిఐ, సిపిఐ ఎంఎల్, సిపిఎంఎల్ న్యూ డెమోక్రసి, కాంగ్రెస్, సమాజ్ వాది, ఆమ్ ఆద్మీ, ఐఎల్పి, లిబరేషన్ కాంగ్రెస్ వంటి పార్టీలకు చెందిన నేతలు కిసాన్ సంయుక్త మోర్చా, సిఐటియు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం వంటి ప్రజాసంఘాలకు చెందిన నేతలు తీవ్రంగా మండిపడ్డారు. రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసం చేస్తూ మనువాద రాజ్యాంగాన్ని అమలు చేస్తున్న మోడీ చర్యలను తప్పు పట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె మాబు మాట్లాడుతూ కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఏకపక్షంగా మార్చిందని, ఈ మార్పులు గ్రామీణ ప్రజల జీవితాలను మరింత దుర్భరంగా మారుస్తాయని తీవ్రంగా విమర్శించారు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించడానికి గ్రామీణ స్థాయిలో ప్రజలను సమీకరించి ప్రజా ఉద్యమం చేపట్టాలని పిలుపునిచ్చారు. పార్లమెంట్ లో ఎటువంటి చర్చలను అనుమతించకుండానే బిల్లును ఆమోదించి చట్టాన్ని స్కీమ్‌గా మార్చడం ప్రజాస్వామ్య విరుద్ధమని తీవ్రంగా మండిపడ్డారు. ప్రజాసంపదను కార్పొరేట్లకు దోచిపెట్టేందుకు మోడీ ప్రభుత్వం చట్టాలను కార్పొరేట్లకు అనుకూలంగా మారుస్తూ రాజ్యాంగ హక్కులను కాలరాస్తుందని ధ్వజమెత్తారు. ఉపాధి హామీ చట్టం అమలులోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా సుమారు రూ.9 లక్షల కోట్ల మేర గ్రామీణాభివృద్ధి పనులు జరిగాయని తెలిపారు. కాలువలు, చెరువులు, రహదారులు, కుంటలు అభివృద్ధి చెంది గ్రామీణ ప్రజలకు కనీస జీవన భద్రత చేకూరటంతో పాటు దేశ ఆర్థికాభివృద్ధికి దోహదపడినట్లు విశ్లేషించారు. అయితే బిజెపి ప్రభుత్వం ఈ చట్టాన్ని నిర్వీర్యం చేయాలనే ఉద్దేశంతో నిధుల కోతలు విధిస్తూ, ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వాలు ముందుగా 40 శాతం నిధులు డిపాజిట్ చేయాలన్న నిబంధన తెచ్చిందని విమర్శించారు. ఇది రాష్ట్రాలపై భారాన్ని మోపి పథకాన్ని అమలు కాకుండా చేసే కుట్రేనన్నారు. దేశ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు దోహదపడిన చట్టాన్ని మోడీ ప్రభుత్వం చేపట్టిన మనువాద చర్యలకు వ్యతిరేకంగా ఐక్య కార్యాచరణ ద్వారా గ్రామ స్థాయిలో ప్రజా పోరాటం చేపట్టాలని తీర్మానం ప్రవేశపెట్టారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ యూపీఏ1 ప్రభుత్వ హయాంలో వామపక్షాల ఒత్తిడితో ఈ చట్టం అమలులోకి వచ్చిందని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో వలసలు తగ్గడం, కొనుగోలు శక్తి పెరగడం వంటి సానుకూల మార్పులు ఈ చట్టం వల్లే సాధ్యమయ్యాయని తెలిపారు. వామపక్ష పార్టీలకు చెందిన 61 మంది పార్లమెంట్ సభ్యులు పదవులు త్యజించి ప్రజలకోసం సాధించిన చట్టం అని గుర్తు చేశారు. కానీ బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రతి బడ్జెట్‌లో నిధులు కోతలు విధిస్తూ చట్టాన్ని నీరుగార్చుతోందన్నారు. రాజ్యాంగం స్థానంలో మనుసిద్ధాంతం అమలు చేస్తున్న చర్యలకు వ్యతిరేకంగా గ్రామీణ ప్రజలను కదలించడానికి ఐక్య కార్యాచరణ రూపొందించాలన్నారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఆర్ మోహన్ మాట్లాడుతూ ప్రపంచ బ్యాంకు సయితం ప్రశంసించిన చట్టాన్ని మోడీ 2016 నుంచి నిర్వీర్యం చేస్తున్నట్లు దుయ్యబట్టారు. కొలతలు, ఎఫ్ ఆర్ ఎస్, నిధులు కోత,యంత్రాల ప్రవేశం వంటి చర్యలతో చట్టాన్ని అపహాస్యం చేసారని ఆరోపించారు. సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు ఎంఎస్ సాయి మాట్లాడుతూ ప్రజలమధ్య వైరుధ్యాలు సృష్టించి ఉపాధి హామీ చట్టాన్ని కార్పొరేట్లకు అనుకూలంగా మారుస్తున్నట్లు ధ్వజమెత్తారు. సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరు రంగారావు మాట్లాడుతూ తమకు తాము దేశభక్తులుగా చాటి చెప్పుకునే కుహనా రాజకీయ నేతలు పేదప్రజలకు పోషకాహారం అందించినపుడే నిజమైన దేశభక్తులని స్పష్టం చేశారు. పేదలకు ఉపాధి, భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. సమాజ్ వాది పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పాశం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టం గ్రామీణ ఆర్థిక వ్యవస్థ తో పాటు, వ్యవసాయ అభివృద్ధికి దోహద పడినట్లు గుర్తు చేశారు. మోడీ ప్రభుత్వం కులాలు, మతాలు పేరుతో వైషమ్యాలు స ృష్టిస్తున్నట్లు ఆరోపించారు. ఈ చర్యలకు వ్యతిరేకంగా ఉద్యమం చేపట్టాలన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరిగినేని వెంకట శేషయ్య మాట్లాడుతూ కేంద్రప్రభుత్వ చర్యలకు నిరసనగా గ్రామీణ పేదలను కదిలించాలని సూచించారు ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు వి సుదర్శన్ మాట్లాడుతూ రాజ్యాంగం పట్ల, ప్రజాస్వామ్యం పట్ల మోడీకి విశ్వాసం లేదన్నారు. ఐఎల్ పి రాష్ట్ర అధ్యక్షులు దాసరి సుందరం మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టం రద్దు చేసే కుట్ర లో కూటమి ప్రభుత్వం కూడా భాగస్వామ్యం ఉందన్నారు. లిబరేషన్ కాంగ్రెస్ నాయకులు చిటితోటి శోభన్ మాట్లాడుతూ దేశసంపదను కార్పొరేట్లకు దోచి పెట్టేందుకు చట్టంలో మార్పులు అన్నారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జుజ్జూరు జయంతి బాబు, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టంపై మొదటి నుంచి భూస్వాములు దుష్ప్రచారం చేస్తున్నారని,భూస్వాములకు అనుకూలంగా కార్పొరేట్ శక్తులకు ప్రయోజనం చేకూర్చే రీతిలో చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్రలో భాగమే పథకం పేరు మార్పుగా అభిప్రాయపడ్డారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రమేష్ మాట్లాడుతూ ఈ పాటికే నిధుల కొరతతో రాష్ట్రాలు అప్పుల్లో కూరుకుపోయి ఉంటే ఈ పథకం మార్పుతో రాష్ట్రాలపై ఆర్థిక భారంమోపే కుట్రగా చట్టం మార్పు తెచ్చినట్లు ఆరోపించారు.కేంద్రం చర్యలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీచట్టాన్ని కాపాడుకునేందుకు గ్రామీణ స్థాయిలో పోరాటం చేపట్టాలని, దీనికి వామపక్ష, లౌకిక ప్రజా తంత్ర శక్తులు ఐక్య కార్యాచరణ రూపొందించాలని ప్రవేశపెట్టిన తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించారు. కార్యక్రమం లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి కొండారెడ్డి, చీకటి శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు కాలం సుబ్బారావు, బి రఘురామ్, వి బాలకోటయ్య, బంకా సుబ్బారావు సీనియర్ నాయకులు వై సిద్దయ్య, పెంట్యాల హనుమంతరావు, కనపర్తి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.



## టీడీపీ కుటుంబాలకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పరామర్శ

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిసెంబర్ 29)
ఉలవపాడులో ఇటీవల కన్నుమూసిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల కుటుంబాలను కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం పరామర్శించారు. ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ దార్ల మల్లికార్జున ఇటీవల గుండెపోటుతో కన్నుమూశారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మల్లికార్జున ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి నివాళి అర్పించారు. మల్లికార్జున కుటుంబ సభ్యులను ఓదార్చి, ఆ కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మల్లికార్జున అకాల మరణం పార్టీకి తీరని లోటు అని, పార్టీకి ఆయన ఎంతో సేవ చేశారని ఎమ్మెల్యే నాగేశ్వరరావు కొనియాడారు. మరో నాయకుడు చింతల సింగయ్య మాతృమూర్తి రాములమ్మ ఇటీవల మరణించగా, ఎమ్మెల్యే వారి ఇంటికి వెళ్లి సింగయ్యను పరామర్శించారు. ఉలవపాడుకు చెందిన టిడిపి కార్యకర్త బొందు వెంకటరమణ ఇటీవల చనిపోగా, ఆయన భార్య పద్మ, ఇతర కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే నాగేశ్వరరావు పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉలవపాడు మండల పార్టీ టిడిపి అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, పార్టీ నాయకులు అంచుపోగు వాసు, తొట్టెంపూడి మాల్యాద్రి, దాసరి వెంకటరావు సన్నిబోయిన ప్రభావతమ్మ, దార్ల యలమందమ్మ, ఎస్‌కె బాబు ఖాదర్ భాష, పసుపులేటి రాము, ఇతర నాయకులు పాల్గొన్నారు.









## ప్రభుత్వ భూమిని కబ్జా చేసి మా ఇల్లు కూల్చిన పి శ్రీనివాసరావు పై చర్యలు తీసుకోవాలి

**దళిత హక్కుల పోరాట సంఘం రాష్ట్ర నాయకులు చప్పిడి రవిశంకర్**



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 29)
ఈదా జ్యూస్లీ జాస్లీన్ ఇంటిని కూల్చిన వేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని సోమవారం ఒంగోలులోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) లో ప్రకాశం జిల్లా కలెక్టర్ పి రాజాబాబుకి దళిత హక్కుల పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షులు చప్పిడి రవిశంకర్ వినత పత్రం అందజేశారు. కలెక్టర్‌తో మాట్లాడుతూ గత నెల 28 -11- 2025న ఇల్లు కూల్చారని అయితే మళ్లీ 27 -12 -2025 న కూల్చిన ఇంటిలో ప్రహరీ గోడ నిర్మించారని, సర్వే నెంబర్ 146 నందు ప్రభుత్వ భూమి ఆక్రమణ చేసి అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకొని మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు, టౌన్ సర్వే అధికారులతో కుమ్మక్కయి మా ఇంటిని కూల్చి గోడ కట్టిన శ్రీనివాసరావు మీద మున్సిపల్ అధికారుల మీద చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కనమాల జయకుమార్, అబ్రహం, ఈ. విజయ్, పి.యెహోను, మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# సింహాచల ఆలయ ఆస్తుల పరిరక్షణకై విశ్వహిందూ పరిషత్ ధర్నా

## కలెక్టర్‌కు మెమోరాండం అందజేత

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 29)

సింహాచల అప్పన్న దేవాలయ భూములను చారిటబుల్ ట్రస్టులకు పబ్లిక్ ఆక్షన్ లేకుండా అతి తక్కువ ధరకు 33 సంవత్సరాలకు కౌలుకి ఇవ్వాలన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దేవాదాయ శాఖ విడుదల చేసిన జీవోకి వ్యతిరేకంగా విశ్వహిందూ పరిషత్ కొన్ని అభ్యంతరాలను తెలుపుతూ హిందూ ధర్మం కోసం దేవాలయ వ్యవస్థ సజావుగా సాగడానికి శతాబ్దాలు కాలంగా హిందూ బంధువులు ఆలయాలకు తమ ఆస్తులను స్థలాలను ఇవ్వడం జరిగింది అలాంటి భూములను 11 సంవత్సరాలు కాదని 33 సంవత్సరాలకు లీజు పొడిగిస్తూ ప్రైవేటు సంస్థలకు ఇచ్చినచో పలు ఇబ్బందులు, గడువు ముగిసిన తర్వాత స్వాధీనం చేసుకునే సమయంలో మరింత జాప్యం, న్యాయ సంబంధమైన సమస్యలు ఏర్పడతాయని ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా దేవాలయ ఆస్తులు ఇలాంటి ఇబ్బందులతో అన్యాక్రాంతం అవడం చూస్తున్నామని విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి ఈమని బలరాం తెలిపారు. దేవాలయాలకు ఆస్తులు ఇచ్చిన దాతల అభిమతమును కాలరచి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు నిరసనగా విశ్వ హిందు పరిషత్ ఒంగోలు జిల్లా ఆధ్వర్యంలో ప్రకాశం భవనం ధర్నాస్థలి వద్ద పెద్ద సంఖ్యలో విశ్వహిందూ పరిషత్ మరియు వివిధ హైందవ సంఘాల కార్యకర్తలు ధర్నా నిర్వహించి స్పందన కార్యక్రమంలో కలెక్టర్ రాజబాబుకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ధర్నా కార్యక్రమంలో ప్రాంత సత్సంగ ప్రముఖ్ సోమ సుబ్బారావు మాట్లాడుతూ హిందూ ధర్మ రక్షణకు, దేవాలయ వ్యవస్థ సజావుగా సాగడానికి భక్తులు సింహాచల అప్పన్న దేవాలయమునకు భక్తులు ఇచ్చిన భూములను ప్రభుత్వం గూగుల్ సంస్థకు 250 ఎకరాలను కట్టపెట్టడానికి చూస్తున్న పరిస్థితులను విశ్వహిందూ పరిషత్ ఖండిస్తుందని ఆలయ ఆస్తుల సంరక్షణకు ప్రభుత్వం మరియు ప్రభుత్వ అధికారుల ఏకపక్ష నిర్ణయాలు సరికాదని హిందూమత అంతర్గత ఆలయ విషయాల్లో ఈ సెక్యులర్ ప్రభుత్వాలు తల దూర్చడం తద్వారా హిందూ ధార్మిక వ్యవస్థలను నాశనం చేయడానికి చేస్తున్న కుట్రలో భాగమని, హిందూ సంస్థల నిర్ణయాలను సరిగా అమలు పరచడానికి మాత్రమే ఎండోమెంట్ ఉన్నదని ఇలా సొంత నిర్ణయాలు తీసుకొని ఆలయ భూములను అన్యులకు కట్టబెట్టడం ఎంత మాత్రం తగదని, లేనిపక్షంలో ప్రజాగ్రహంకు గురికావలసి వస్తుందని తెలిపారు. తక్షణమే ప్రభుత్వం తను తీసుకున్న నిర్ణయాలను పునఃసమీక్షించుకోవాలని కోరారు. ధర్నా కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ప్రాంత సత్సంగ ప్రముఖ సోమ సుబ్బారావు జిల్లా కార్యదర్శి ఈమని బలరాం, పి. వెంకటేశ్వర్లు, పెరుమాళ్ళు, ఐ సీతారామయ్య, గడ్డం శ్రీను, పి పున్నారావు, దేసు వెంకయ్య, వి సుబ్బారావు, ప్రచార ప్రముఖ్ రాధా రమణ గుప్తా జంధ్యం, ధనిశెట్టి రామునాయుడు, బి రవి, పి శ్రీనివాసరావు, అనిల్ మరియు బీజేపీ, శ్రీగిరి గిరిప్రదక్షిణ కమిటీ, ఆర్ఎస్ఎస్, తదితర ధార్మిక సంస్థల కార్యకర్తలు పాల్గొన్నారు.



# “ప్రజా సమస్యల పరిష్కార వేదిక”లో అందిన అర్జీలను సత్వరం పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ పి రాజాబాబు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 29)

‘ప్రజా సమస్యల పరిష్కార వేదిక” లో అందిన అర్జీలను సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం ఒంగోలు కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంతో పాటు “ప్రజా సమస్యల పరిష్కార వేదిక” (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, జిల్లా రెవెన్యు అధికారి చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శ్రీధర్‌రెడ్డి, కుమార్, జాన్సన్, కళావతి, విజయజ్యోతిలతో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ధరఖాస్తులను పిజిఆర్ఎస్ లో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని వివిధ గ్రామాల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం అర్జీదారులు అందించిన వినతులను పరిశీలించి నాణ్యతతో వాటి పరిష్కారానికి సంబంధించిన అర్జీని వెబ్ సైట్ లో అప్ లోడ్ చేయాలని ఆదేశించారు. అర్జీలను నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని తెలిపారు. ప్రతి అర్జీని సంబంధిత ప్రధాన అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఎండార్స్ మెంట్ ఇవ్వాలని తెలిపారు. తీ రోజు నిర్వహించిన “ప్రజా సమస్యల పరిష్కార వేదిక” కార్యక్రమంలో మొత్తం 399 అర్జీలు రాగా రెవెన్యూ అంశాలపై 146 దరఖాస్తులు రాగా, వివిధ సమస్యలపై 253 వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# టిడిపి కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర



(షణ్ముఖ వెలుగు, పామూరు, డిసెంబర్ 29)

పామూరు పట్టణం నందు నూతనంగా పామూరు మండల పార్టీ అధ్యక్షులుగా బొల్ల నరసింహం అధిష్టానం ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా పామూరు పట్టణం నందు టిడిపి కార్యాలయం సోమవారం కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు ఈ సందర్భంగా శాసనసభ్యులు డాక్టర్ ముఖ్య నరసింహ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభివ ృద్ధికి అందరూ సహకరించి పార్టీని బలోపేతం చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటివెంకటేష్, పువ్వాడి వెంకటేశ్వర్లు, ఏఎంసి రమ శ్రీనివాస్, వైస్ ఏఎంసి పాలపర్తి వెంకటేశ్వర్లు, గవర్నమెంట్ హాస్పిటల్ చైర్మన్ నర్సింగ్ సాంబయ్య, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రెండో సారి ఉత్తమ ఎన్ఎస్ఎస్ పీవో అవార్డ్ సాధించిన ఎస్ఎస్ఎన్ అధ్యాపకుడు టి రాజేంద్రబాబు






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 29)

ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయంలోని ఎన్ఎస్ఎస్ విభాగ పరిధిలో ప్రకాశం జిల్లాకు సంబంధించి 2024-25 విద్యా సంవత్సరానికి అవార్డులు ప్రకటించారు. ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయ ఇంచార్జీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మూర్తి, స్టేట్ కో ఆర్డినేటర్ సుధాకర్ విశ్వవిద్యాలయంలో శుక్రవారం ఈ అవార్డులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల అధ్యాపకుడు టి రాజేంద్రబాబు చేసిన సేవలను గుర్తించి ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయంలో ఈ నెల 12 వ తేదీన ఉత్తమ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి అవార్డ్ ను అందచేశారు. ఈ సందర్భంగా రాజేంద్రబాబును కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపల్ వై సత్యనారాయణరెడ్డి కళాశాలలో అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ సభలో ఆయన మాట్లాడుతూ మా కళాశాల అధ్యాపకుడు రాజేంద్రబాబు గత ఏడాది ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరిధిలో ఉత్తమ ఎన్ఎస్ఎస్ పీవో అవార్డు సాధించి ఉన్నారు. ఈ ఏడాది కూడా ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం పరిధిలో ఉత్తమ ప్రోగ్రామ్ అధికారి అవార్డ్‌ను సాధించటం చాలా సంతోషదాయకమని అతడిని అభినందించారు. ఇలాగే విశ్వవిద్యాలయ స్థాయిలో ఎన్నో అవార్డులు సాధించాలని మనస్ఫూర్తిగా కోరారు. ఇప్పటికీ యూనివర్సిటీ పరిధిలో మా కళాశాల 11 సార్లు బెస్ట్ రిసల్ట్ అవార్డును సాధించిందని అలాగే బెస్ట్ అవార్డులు సాధించడం చాలా గొప్ప విషయమన్నారు. ఇలాంటి అవార్డులు సాధించడం మాకు కొత్త ఏమి కాదని, ముమ్ముందు ఎన్నో అవార్డులు సాధిస్తామని ప్రసంగించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు టి రాజేంద్రబాబు, పి నీలిమ, బి శ్యామల, వైస్ ప్రిన్సిపల్ టి రాజశేఖర్‌రెడ్డి, అధ్యాపకులు జోసెఫ్, పూర్ణచంద్రరావు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# లాజిస్టిక్స్, పార్సిల్ సర్వీస్‌లలో ఎక్సైజ్ అధికారుల ఆకస్మిక తనిఖీ










(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, డిసెంబర్ 29)

జిల్లా డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి ఆదేశాలు మేరకు గంజాయి, డ్రగ్స్ , ఇతర రాష్ట్రాల సంబంధించి మద్యం సీసాలు గురించి చీమకుర్తి పట్టణంలోని విజయసాయి, వీఆర్ఎల్, ఎస్‌డీఎల్ఎస్, ఏఎన్ ఆర్ఎల్ పార్సిల్ ఆఫీసులను తనిఖీ చేసి సదరు ఆఫీసులయందు ఎటువంటి గంజాయి. ఇతర రాష్ట్రాల సంబంధించి మద్యం సీసాలు లేవని నిర్ధారించారు.అదే విధంగా సదరు పార్సిల్ యజమానులకు పండుగల సీజన్ ఉన్నందున అనుమానిత పార్సిల్ ఏమైనా ఉన్నయడల తమకు కానీ, తమ కార్యాలయంకు తెలియపర్చమని కోరారు. అదే విధంగా చీమకుర్తి పట్టణంలోని దర్శి పోవు రోడ్డు నందు గంజాయి, ఇతర రాష్ట్రాల మద్యం సీసాలు గురించి రూట్ వాచ్ చేసి, ఎటువంటి నేరాలు అనుమానిత చర్యలు లేవని చీమకుర్తి ఎక్సైజ్ సీఐ ఎం సుకన్య స్పష్టం చేశారు. వారితోపాటు ఎక్సైజ్ శాఖ సిబ్బంది ఉన్నారు.

# పదో తరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతులు

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, డిసెంబర్ 29)

విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకుని, వాటిని ఎలా చేరుకోవాలో తెలుసుకోవాలని ప్రేరణాత్మక వ్యక్త సుధీర్ సంద్రా సూచించారు.ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్స్ అసోసియేషన్ (ఏ.పి.పి.యు.ఎస్.ఎం.ఎ) ఆధ్వర్యంలో స్థానిక వెంగమాంబ ఫంక్షన్ హాలు పదోతరగతి విద్యార్థులకు మోటివేషన్ క్లాసులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు చదువులో ప్రోత్సహించడం, లక్ష్యాలను నిర్దేశించుకోవడం, ఆత్మవిశ్వాసాన్ని పెంచుకోవడం, కష్టపడి చదవడం, ఒత్తిడిని జయించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కందుకూరు డిప్యూటీ డి.ఈ.ఓ పివీ నరసింహారావు, ఎం ఈ ఓ లు నాగకుమార్ శర్మ, సుబ్బారెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తమ సామర్థ్యాలపై నమ్మకం కలిగించుకొని, భయాలను అధిగమించేలా ముందుకు సాగాలన్నారు.సమయపాలన, క్రమబద్ధమైన అధ్యయన అలవాట్లను నేర్చుకోవాలని తెలిపారు. విద్యార్థులు పరీక్షల భయం, ఒత్తిడిని జయించడానికి మానసిక స్థైర్యాన్ని ఉపాధ్యాయులు కల్పించాలని పేర్కొన్నారు. ప్రతికూల ఆలోచనలను తొలగించి, సానుకూలంగా ఆలోచించేలా ప్రోత్సహించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు రామారావు, సెక్రటరీ సాయిబాబా, ట్రెజరర్ రాఘవులు, పలు పాఠశాల కరస్పాండెంట్లు మర్రెడ్డి, శ్రీను, వేణు, సోమా నాయుడు, కలగారెడ్డి, ఉలవపాడు సెయింట్ జోసెఫ్ స్కూల్ వర్గీస్, తదితరులు పాల్గొన్నారు.








# విద్యార్థినీ, విద్యార్థులను కుటుంబ సభ్యుల్లా చూసుకోవాలి

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి షేక్ ఇబ్రహీం షరీఫ్**





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 29)**

వసతి గృహాల్లో ఉండే విద్యార్థినీ, విద్యార్థులను అధ్యాపకులు, వసతి గృహ సిబ్బంది తమ యొక్క కుటుంబ సభ్యుల వలె చూసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ న్యాయమూర్తి షేక్ ఇబ్రహీం షరీఫ్ అన్నారు. ఈ నెల 29 న కొత్తపట్టణం మండలంలోని పాదర్తిలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని న్యాయమూర్తి సందర్శించి ఆ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బాల్యవివాహాల వల్ల జరిగే అనర్థాలు మరియు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అంశం మీద అవగాహన కలుగ చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్క తల్లి తండ్రి మరియు అధ్యాపకులు చిన్నతనం నుండే ఈ విషయాల మీద అవగాహన కలుగజేయాలని తద్వారా భవిష్యత్తులో జరగబోయే అనర్థాలను నిర్మూలించవచ్చని అన్నారు. అదేవిధంగా వివాహ వయో పరిమితిని దృష్టిలో పెట్టుకొని వివాహాలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జువ్వనైల్ జస్టిస్ లీగల్ అడ్వైజర్ రత్న ప్రసాద్ మాట్లాడుతూ 1098 గురించి, 100 గురించి అవగాహన కలుగజేశారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా బాలికల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు ముక్కోటి ఏకాదశి

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిసెంబర్ 29)**

ముక్కోటి ఏకాదశి సందర్భంగా మంగళవారం శ్రీదేవి భూదేవి సమేత శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి దేవస్థానంలో స్వామివారు మహావిష్ణువు అలంకారంలో ఉత్తర ద్వారంలో భక్తులకు దర్శనమివ్వ నున్నట్లు ఆలయ ఈఓ శ్రీనివాసరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 5 గంటల నుంచి భక్తులకు స్వామివారి దర్శన భాగ్యం కల్పిస్తామని పేర్కొన్నారు. ముక్కోటి సందర్భంగా ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయం లో స్వామివారు ఉత్తర ద్వారంలో భక్తులకు దర్శనమిస్తారని ఆలయ కమిటీ సభ్యుడు రమేష్ తెలిపారు. తెల్లవారుజామున 5 గంటల నుంచి భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జైలు

**(షణ్ముఖ వెలుగు, బెస్తవారిపేట, డిసెంబర్ 29)**

బేస్తవారిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక వ్యక్తి ఐచర్ లారీ తోలుతూ డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడగా మరో నలుగురు వ్యక్తులు బైకు తొలుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడగా సదరు 5 మంది వ్యక్తులను బేస్తవారిపేట ఎస్ఐ, గిద్దలూరు ఏజీఎఫ్‌సీఎం కోర్టు నందు హాజరు పెట్టారు. గిద్దలూరు ఏజీఎఫ్‌సీఎం కోర్టు జడ్జి అయిన భరత్ చంద్ర ఐచర్ తోలిన వ్యక్తికి 34 రోజులు జైలు శిక్ష, రూ.10వేలు జరిమానా, బైకు తోలిన వ్యక్తులు ఒక్కొక్కరికి 12 రోజులు జైలు శిక్ష, రూ.10 వేలు జరిమానా, 13 రోజులు జైలు శిక్ష, రూ.10 వేలు జరిమానా, 15 రోజులు జైలు శిక్ష, రూ.10 వేలు జరిమానా, 13 రోజులు జైలు శిక్ష, రూ.10 వేలు జరిమానా వేయటం జరిగింది.

# కేబినెట్ ఆమోదం పై హర్షం తెలిపిన ఎమ్మెల్యే నాగేశ్వరరావు

**కందుకూరు పై మాట నిలబెట్టుకున్న కూటమి పెద్దలకు ధన్యవాదాలు**
**జనవరి 4న కందుకూరులో ఉచిత నేత్ర వైద్య శిబిరం**
**నూతన సంవత్సర వేడుకలను క్రమశిక్షణతో జరుపుకోండి**
**ఇక నిరంతరం యజ్ఞంలా కందుకూరు అభివృద్ధి**
**ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**

**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, డిసెంబర్ 29)**

కందుకూరు నియోజకవర్గాన్ని తిరిగి ప్రకాశం జిల్లాలో కలుపుతూ రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలపటంపై కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో మాట ఇచ్చిన విధంగా, కందుకూరు ప్రజల ఆకాంక్షను నెరవేర్చినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, పునర్విభజన కమిటీ సభ్యులకు కందుకూరు నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. స్థానిక టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ప్రజల అభిప్రాయాలు, ఆశలకు అనుగుణంగా తాము చేసిన పోరాటం ఫలించిందని ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. కందుకూరు చరిత్రలో ఇది మరిచిపోలేని అధ్యాయమని తెలిపారు. డిసెంబర్ 31న కందుకూరు నియోజకవర్గంను ప్రకాశం జిల్లాలో కలుపుతూ గెజిట్ విడుదలవుతుందని ఎమ్మెల్యే వివరించారు. కందుకూరు నియోజవర్గ ప్రజలందరికీ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సర వేడుకలను ప్రతి ఒక్కరు సంతోషంగా జరుపుకోవాలని, అదే సమయంలో తోటివారికి ఇబ్బంది కలగకుండా, శాంతి భద్రతలకు విఘాతం ఏర్పడకుండా క్రమశిక్షణతో వ్యవహరించాలని ఎమ్మెల్యే సూచించారు. కందుకూరు పట్టణంలో 5.43 కోట్ల రూపాయలతో రోడ్ల వెడల్పు, డివైడర్, సెంట్రల్ లైటింగ్ పనులు దాదాపు పూర్తి అయ్యాయని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు తెలిపారు. గుడ్లూరు రోడ్డు, సింగరాయకొండ రోడ్డులో



త్వరలో ప్రారంభోత్సవ కార్యక్రమాలు ఉంటాయన్నారు. తర్వాత కోవూరు రోడ్డు, కనిగిరి రోడ్డులో ఈ పనులు మొదలవుతాయన్నారు. కందుకూరు పట్టణంలో అభివృద్ధి పనుల కోసం మరో 5 కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు పంపగా, త్వరలో నిధులు మంజూరు కానున్నాయని ఎమ్మెల్యే నాగేశ్వరరావు చెప్పారు. తన చిన్న కుమారుడు సందీప్ పుట్టినరోజు సందర్భంగా జనవరి 4వ తేదీన కందుకూరులో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే నాగేశ్వరరావు వెల్లడించారు. గుంటూరు శంకర కంటి ఆసుపత్రి పెదకాకాని, గుంటూరు వారి ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి మందులు కూడా అందిస్తామని చెప్పారు.

కంటి ఆపరేషన్లు అవసరమైన వారికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. నియోజకవర్గ ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల టిడిపి అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, నెల్లూరు పార్లమెంటు పార్టీ ఉపాధ్యక్షుడు ఉన్నం వీరాస్వామి పాల్గొన్నారు.

# రైతన్న మీకోసం కార్యక్రమం





**(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, డిసెంబర్ 29)**

మండలంలోని గార్లదిన్నె గ్రామంలో సోమవారం నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి హాజరయ్యారు. తొలుత గార్లదిన్నె గ్రామానికి చెందిన 30 వైసీపీ కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. అదే విధంగా మండలంలోని వెలుగండ్ల గ్రామానికి చెందిన 20 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో





చేరిన వారందరికీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు పాలన దక్షిత, నియోజకవర్గంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అభివృద్ధిని చూసి పార్టీలో చేరుతున్నామని చెప్పడం తమకు ఎంతో గర్వంగా ఉందన్నారు. అంతకు ముందు జరిగిన రైతన్న మీకోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసిపి పాలకులు పూర్తికాని వెలుగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేసి ప్రజలను మోసం చేశారన్నారు. అదే విధంగా ఎన్నో పోరాటాలు చేసినా గత పాలకులు మార్కాపురం జిల్లా ఇవ్వలేదన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మార్కాపురం ప్రత్యేక జిల్లా ప్రకటించి ఈ ప్రాంత వాసుల గుండెల్లో దేవుడయ్యాడన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మూరబోయిన బాబురావు యాదవ్, పొదిలి ఏఎంసి ఛైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంసా, గొట్లగట్టు సర్పంచ్ పెరికే సుఖదేవ్, కాటం రాజు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి రూ.4 కోట్లు మంజూరు చేసిన సీఎం చంద్రబాబు

**ఆలయ నిర్మాణానికి 33 లక్షలు విరాళం ప్రకటించిన చీఫ్ విప్ జీవి**
**ప్రజల భాగస్వామ్యంతో త్వరితగతిన ఆలయం నిర్మాణం**
**ఆలయ అభివృద్ధి నూతన కమిటీని అభినందించిన చీఫ్ విప్ జీవి**

**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, డిసెంబర్ 29)**

వినుకొండ కొండపై వేంచేసి ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ పురం నిర్మాణానికి సీఎం చంద్రబాబు నాయుడు 4కోట్లు నిధులు మంజూరు చేశారని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తెలిపారు. రామలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి నూతన కమిటీ ప్రమాణ స్వీకారం మహోత్సవానికి చీఫ్ విప్ జీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి పాలనలో నాటి పాలకులు రామలింగేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి ప్రభుత్వ నిధులు అవసరం లేదని లిఖితపూర్వకంగా ఇవ్వడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రామలింగేశ్వర స్వామి దేవాలయ నిర్మాణ విషయాన్ని తాను సీఎం దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని, సిజిఎఫ్ గ్రాంట్ ద్వారా నాలుగు కోట్లు మంజూరు చేయటం గొప్ప విషయం అన్నారు. ప్రజల భాగస్వామ్యంతో ఆలయ నిర్మాణం జరగాల్సి ఉందని, నూతన కమిటీ









సభ్యులు సంకల్పంతో దేవాలయ నిర్మాణం తొలితగతిన పూర్తి చేయాలని ఆయన సూచించారు. సీత జాడ విన్న కొండ వినుకొండ కు ఉన్న చారిత్రాత్మక చరిత్రను ప్రతిభింభించేలా ఆలయ ప్రాకారాలు, దేవతా మూర్తుల విగ్రహాలు, ఆలయ చరిత్రను కళ్ళకు కట్టినట్లుగా చూపే ఆకృతులు ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. ఆలయ నిర్మాణానికి తన వంతు సాయంగా 33 లక్షలు విరాళం ప్రకటిస్తూ చీఫ్ విప్ జీవి 11 లక్షలు నూతన కమిటీకి అప్పగించారు. ఆలయ నిర్మాణంలో ప్రజలందరినీ భాగస్వామ్యం చేసి విరాళాలు సేకరించి దేవాలయాన్ని పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో జిడిసిసిబి చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, ఈవో సుధాకర్‌రెడ్డి, నూతన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# రైతుల జీవితాల్లో వెలుగులు నింపటమే లక్ష్యం

## మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి





(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, డిసెంబర్ 29)

రైతుల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యమని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని గానుగపెంట, పోతలపాడు గ్రామలలో రైతన్న మీకోసం కార్యక్రమలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొతలపాడు గ్రామంలో మొదటగా రూ.15 లక్షలతో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. అనంతరం పొతలపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన మినీ గోకులం షెడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్రానికి వ్యవసాయ విధానాల్లో పెరటి తోటల పెంపకం పై సంబంధిత అధికారులతో ముందుగా ప్రసంగించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ గత ఐదేళ్ల వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో రాష్ట్రం అన్ని విధాల దివాలా తీసిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రానికి వస్తున్న పరిశ్రమల యజమానులను రాష్ట్రానికి రానివ్వకుండా మోకాలడ్డుతున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో జిల్లాల విభజన జరిగిందన్నారు. అన్ని విధాల అభివృద్ధిలో వెనుకబడిన పశ్చిమ ప్రాంతమైన మార్కాపురం జిల్లాగా ప్రకటించడంలో వివక్షత చూపించారన్నారు. అప్పట్లో తాము ప్రతిపక్షంలో ఉండి అన్ని రాజకీయ పార్టీలను, ప్రజా సంఘాలను కలుపుకొని జిల్లా సాధన కోసం సుమారు 63 రోజుల పాటు రిలే నిరాహార దీక్షలు చేయడం జరిగిందన్నారు. ఆ సమయాలలో పోలీసులతో మమ్ములను దీక్షలు చేయకుండా లాఠీలను ఉపయోగించి తమ పై అక్రమ కేసులు బనాయించి పోలీస్ స్టేషన్‌లో బంధించడం జరిగిందన్నారు. అన్ని గ్రామాల్లోని ప్రజలు బాగా ఆలోచించి ఏ ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడుతుంది, ఏ ప్రభుత్వం ఉపయోగ పడటం లేదో గమనించాలన్నారు. నారా చంద్రబాబునాయుడు పరిపాలనా విధానాన్ని చూసి వైఎస్ఆర్ పార్టీ వారు జీర్ణించుకోలేక కోటి సంతకాల సేకరణ అనే నినాదంతో మెడికల్ కాలేజీల పై గ్రామ గ్రామాన తప్పెట్లు, మేళతాళాలతో ఊరేగుతున్నారన్నారు. అలాంటి వారికి మీరే తగిన బుద్ధి చెప్పాలని కోరారు. కూటమి ప్రభుత్వం పై మీ ఆదరాభిమానాలు ఎల్లవేళలా ఉన్నట్లయితే రాష్ట్రం సస్యశ్యామలంగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం రైతు సోదరులందరూ రసాయనక ఎరువులు ఎక్కువగా వాడటం మూలాన భూమితో పాటు, మన ఆరోగ్యాలు కూడా చెడిపోయి అనారోగ్యానికి గురవుతున్నారు. పూర్వం వ్యవసాయదారులు ఎలా పంటలకు ప్రకృతి విలువలతో కూడిన ఎరువులను ఉపయోగిస్తున్నారో వాటిని వాడి ఆదాయంతో పాటు మన ఆరోగ్యాలు కాపాడుకోవాలన్నారు. సీజనల్‌గా పండించే పంటలకు గిట్టుబాటు ధరలు కలిగే విధంగా ప్రభుత్వం కలిగిస్తుంది అన్నారు. సంబంధిత అధికారులను రైతులు పండించే పంటల పై వారి సలహాల ప్రకారం ఎరువులను ఉపయోగించి లాభసాటిగా మారాలన్నారు. రైతు డీలా పడినట్లు అయితే దేశమే అన్ని విధాల నష్టపోతుందన్నారు. రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నిరందిస్తారన్నారు. ప్రతి రైతు డిమాండ్‌తో కూడిన పంటలను సాగు చేసుకోవాలన్నారు. వ్యవసాయ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అగ్రిటెక్లాంటి పరిస్థితి కల్పించిందన్నారు. రైతులు బాగుపడాలంటే ఫుడ్ ప్రాసెసింగ్ లాంటి విధానాలను అలవర్చుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం 13 వేల కోట్ల రూపాయలతో 38 ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలను ఏర్పాటు చేసిందన్నారు. ఈ పరిశ్రమలను 175 నియోజకవర్గాలలో ప్రవేశపెట్టినట్లు ఎమ్మెల్యే అన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను కల్పిస్తుంది అన్నారు. రైతులు పండించిన ప్రతి పంటను సంబంధిత అధికారులతో నమోదు చేయించుకుని కరువు కాటకాలు సంభవించినపుడు కేంద్ర ప్రభుత్వం నుండి ఫసల్ బీమా లాంటి పథకాల ద్వారా రైతులు ఆర్థికంగా నిలుదొక్కుంటారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలతో సూపర్ హిట్ అయిందన్నారు. 20 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. ఈ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వం అన్నారు. ప్రతి ఒక్కరు ఇంటికి వెళ్లి ఏ ప్రభుత్వం మంచిదో మీరే బేరీజు వేసుకోవాలన్నారు. ప్రజా తీర్పుకు మించిన తీర్పు మరొకటి లేదన్నారు. అనంతరం పశ్చిమ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అయిన మార్కాపురం జిల్లాగా ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి గ్రామ మహిళలు, టిడిపి నాయకులు ఘనంగా క్షీరాభిషేకం చేసి వారి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, మండల టిడిపి కన్వీనర్ ఉడుముల చిన్నపరెడ్డి, మార్కాపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, ఒంగోలు పార్లమెంటు ఉపాధ్యక్షులు కంచర్ల కాశయ్య, మండల మాజీ ఎంపీపీ పులి వేముల ఏసుదాసు, రాష్ట్ర కమ్మ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్, పుచ్చనూతల గోపీనాథ్ చౌదరి, మాజీ జెడ్పిటిసి రావి భాషాపతిరెడ్డి, మండల మాజీ సొసైటీ అధ్యక్షుడు టి వెలుగొండరెడ్డి, మేకల వెంకట్, కందుల చిట్టిబాబు, నంబుల లక్ష్మయ్య, కే శ్రీనివాసులు, ఈర్ల వెంకటయ్య, జి సుబ్బయ్య, మేకల అచ్చిరెడ్డి, నాగ తిరుపతయ్య, నంద్యాల పెద్ద కాశయ్య, రావి కపిల్ అరుణ్‌రెడ్డి, చలమయ్య, ఈర్ల పెద్ద కాశయ్య, వి వెంకటరెడ్డి, వి రాజారాంరెడ్డి, కె చిన్న కాశిరెడ్డి, ఆర్ గురవయ్య, జి నరసింహారావు, కే నారాయణరెడ్డి, టిడిపి కార్యకర్తలు, గ్రామ ప్రజలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# డివైడర్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, డిసెంబర్ 29)

కందుకూరు పట్టణంలో 5.43 కోట్ల రూపాయలతో జరుగుతున్న డివైడర్, సెంట్రల్ లైటింగ్, ఇతర అభివ ృద్ధి పనులను కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం పరిశీలించారు. టిడిపి నాయకులు, మున్సిపల్ అధికారులతో కలిసి పామూరు రోడ్డు జంక్షన్ వద్ద పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పామూరురోడ్డు జంక్షన్ లో ఏర్పాటు చేస్తున్న సర్కిల్ పనులను పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు. అక్కడి నుంచి పామూరు బస్టాండ్ వైపు నిర్మించిన డివైడర్, కరెంటు స్తంభాలు, డివైడర్ మధ్యలో ఏర్పాటు చేసిన మొక్కలను దగ్గరగా గమనించారు. పనులు త్వర త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్టీఆర్ సర్కిల్ నుంచి పామూరు రోడ్డు జంక్షన్ వరకు పనులు పూర్తికాగా, డిసెంబర్ 31వ తేదీ సాయంత్రం ప్రారంభించేందుకు ఏర్పాట్లు చెయ్యాలని సూచించారు. అంబేద్కర్ విగ్రహం నుంచి దివి కొండయ్య చౌదరి విగ్రహం వరకు పనులను సంక్రాంతిలోపు పూర్తి చేయాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఈ గణపతి, ఏఈ బాలాజీ, పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల టిడిపి అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, నెల్లూరు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షుడు ఉన్నం వీరాస్వామి, బెజవాడ ప్రసాద్, కాంట్రాక్టర్ గొంది నర్సింగరావు, షేక్ మున్న, తల్లపనేని రవీంద్ర, మంచిరాజు మురళి, ఇతర నాయకులు పాల్గొన్నారు.





# ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు

### మద్దిపాడు మండల టిడిపి సీనియర్ నాయకులు పోతినేని శ్రీనివాసరావు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 29)

ఏడాదిలో వచ్చు 24 ఏకాదశులన్నిటిలో ముక్కోటి ఏకాదశికి ప్రత్యేక ప్రాధాన్యత వున్నది. వైకుంట ద్వారాలు తెరుచుకొనే రోజునే అనగా యోగ నిద్ర నుండి లేచిన శ్రీ మహావిష్ణువును ముక్కోటి దేవతలు వైకుంట ద్వార దర్శనం చేసుకునే రోజునే ముక్కోటి ఏకాదశిగా లేక తొలి ఏకాదశిగా ప్రజలు పండుగ చేసుకుంటారు. విష్ణు భగవానుని పూజించిన వారికి మోక్ష ప్రాప్తి కలుగునని పురాణాలు తెలియజేస్తున్నవి. జిల్లా ప్రజలు ముక్కోటి ఏకాదశి పర్వదినాన ఉపవాసముండి, విష్ణు భగవానుని భక్తిశ్రద్ధలతో పూజించి, సుభ ఫలితాలు పొంది, సుఖ సంతోషాలతో వుండాలని కోరుచూ జిల్లా ప్రజలకు, సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్‌కి మద్దిపాడు మండల నాయకులకు, పెద్దకొత్తపల్లి పంచాయితీ గ్రామస్తులకు ముక్కోటి ఏకాదశి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఉత్తమ సేవలకు గాను సిఎస్ పురం ఎస్ఐ ఎం వెంకటేశ్వర నాయక్‌కు ప్రశంసాపత్రం




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 29)

సిఎస్‌పురం పోలీస్ స్టేషన్ ఎస్ఐగా ఎం వెంకటేశ్వర నాయక్ విధుల్లో చేరినప్పటి నుంచి నేటి వరకు కేసులు పెండింగ్ లేకుండా త్వరితగతిన పరిష్కరించినందుకు, లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీ చేసినందుకు గాను ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు చేతుల మీదుగా జిల్లా స్థాయి వార్షిక క్రైమ్ మీటింగ్ నందు ప్రశంస పత్రం అందుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఎస్ఐ నాయక్‌ను రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు, ప్రకాశం జిల్లా జన విజ్ఞాన వేదిక ఉపాధ్యక్షులు దాసరి గురుస్వామి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో ఇలాంటి అవార్డులు మరెన్నో అందుకుని మంచి స్థాయికి రావాలని ఆయన ఆకాంక్షించారు.

# శ్రీ ప్రసన్న చెన్నకేశవ ఆలయంలో ఉత్తర ద్వారా దర్శనం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 29)

ఒంగోలులోని కేశవ స్వామి పేట లో శ్రీ ప్రసన్న చెన్నకేశవ స్వామి వారి దేవస్థానం నందు వైకుంఠ ఏకాదశి (ముక్కోటి ) సందరరేగా నేడు ఉత్తర ద్వారా దర్శనంకు అన్నీ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కార్య నిర్వహణ అధికారి రావెల్ల శివశంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని, అలాగే భక్తులు కూడా పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదములు స్వీకరించాలని కోరారు. భక్తులకు ప్రత్యేకమైన క్యూలైన్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

# టిట్కో లబ్ధిదారులను మోసం చేసిన జగన్ –చీఫ్ విప్ జీవి





**అర్హులైన పేదలకు రూ.5 లక్షల ఇల్లు ఇవ్వటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం**

**టిట్కో ఇల్లు వద్ద సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన చీఫ్ విప్ జీవి**

**2.85 కోట్లతో సబ్‌స్టేషన్ పనులు ప్రారంభం**





**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, డిసెంబర్ 29)**

టిట్కో గృహాల లబ్ధిదారులను జగన్మోహన్ రెడ్డి మోసం చేశాడని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు విమర్శించారు. టిట్కో గృహాల వద్ద సబ్ట్షేషన్ నిర్మాణానికి సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం చీఫ్ విప్ జీవి మాట్లాడుతూ పేదలకు పక్కా గృహాలు కల్పించాలని లక్ష్యంతో 2016–19 నాడు సీఎం చంద్రబాబు నాయుడు టిట్కో గ ృహాలను తీసుకువచ్చి ఫేస్ వన్ ద్వారా గ ృహ నిర్మాణం చేసి అర్హులకు ఇవ్వటం జరిగిందని, ఫేస్ టూ లో 80 శాతం గ ృహ నిర్మాణ పనులు పూర్తి చేయటం అప్పటికే ఒక్క అవకాశం అని ప్రజలను మోసం చేసిన వైసిపి అధికారంలోకి వచ్చి ఐదేళ్లు టిట్కో గ ృహాలని పూర్తి చేయకుండా పేదలకు అన్యాయం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే టిట్కో ఇల్లు లబ్ధిదారులను ఆదుకునేందుకు శరవేగంగా పనులు పూర్తి చేసి మౌలిక వసతులు కల్పిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో అర్హులైన 5 లక్షల మంది పేదలకు ఇల్లు కల్పించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని తెలిపారు. 18 ఏళ్ల కూటమి పాలనలో రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే మూడు లక్షల ఇల్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఇళ్ల స్థలం లేని పేదలకు పట్టణంలో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వనుందన్నారు. దీనిలో భాగంగా వినుకొండ టిట్కో ఇళ్లకు కరెంటు సౌకర్యానికి 2.85 కోట్లు నిధులతో 33/11 కెవి సబ్ స్టేషన్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అలాగే త్రాగునీరు సరఫరాకు పైప్ లైన్, రోడ్లు, డ్రైనేజీ,హెల్త్ సెంటర్, అంగన్వాడ సెంటర్ తదితర మౌలిక వసతులు కల్పిస్తున్నామని వివరించారు. వినుకొండ పట్టణంలోని పేదలకు నాడు మేము 4047 టిట్కో గ ృహాలు తీసుకువచ్చి పనులు ప్రారంభిస్తే ఐదేళ్ల వైసిపి పాలనలో బ్రహ్మనాయుడు 2 వేలకు పైగా గ ృహాలను రద్దుచేసి పేదలకు అన్యాయం చేశారని అన్నారు. ఐదేళ్లు అరాచక పాలన సాగించిన బ్రహ్మనాయుడు నేడు నిరాధారమైన ఆరోపణలు చేయడం సరికాదని ప్రజలు ఏ విధంగా బుద్ధి చెప్పారో గుర్తు చేసుకోవాలన్నారు. 1440 టిట్కో ఇల్లు పూర్తి చేయడం జరిగిందని త్వరలో లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జిడిసిసిబి చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, కూటమి నాయకులు, విద్యుత్ శాఖ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

---

## ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాపై ఉక్కుపాదం మోపాలి

**జిల్లా కలెక్టర్ పి రాజాబాబు**





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 29)**

ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాపై ఉక్కుపాదం మోపాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాలకు వ్యతిరేకంగా ఒక్క ఇసుక రేణువు తరలినా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. పాలేరు వాగు నుంచి జరుగుమల్లి, పొన్నలూరు మండలాల్లో అక్రమంగా ఇసుకను తవ్వి తరలిస్తున్నట్లు ఫిర్యాదులు రావడంతో జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజుతో కలిసి సంబంధిత అధికారులతో సోమవారం ప్రకాశం భవనంలో ఆయన సమీక్షించారు. స్థానిక పరిస్థితులపై కలెక్టర్ ఆరా తీశారు. వాగులు, ఇతర వనరుల్లో లభ్యమయ్యే ఇసుకను కేవలం 500 మీటర్ల పరిధిలోని స్థానిక గ్రామస్తులు మాత్రమే వినియోగించుకునేలా ప్రభుత్వం వెసులుబాటు ఇచ్చిందన్నారు. అంతేతప్ప... పాలేరులో ఇసుకను తవ్వి ఇతర ప్రాంతాలకు తరలించడానికి అనుమతి లేదన్నారు. ప్రభుత్వం అధికారికంగా ఏర్పాటుచేసిన యార్డుల నుంచి మాత్రమే వినియోగదారులు ఇసుకను కొనుగోలు చేయాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఇసుకను తవ్వినా, రవాణా చేసినా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆయన స్పష్టం చేశారు. అక్రమంగా ఇసుకను తరలించే వాహనాలను సీజ్ చేయాలని చెప్పారు. పాలేరులోని ఇసుకను వాగు ప్రవహిస్తున్న గ్రామాల ప్రజలే వినియోగించుకునేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఒక కౌంటర్ ఏర్పాటు చేసి, ఇసుక అవసరం ఉన్నట్లుగా పంచాయతీ కార్యదర్శి ద్వారా రసీదు తెచ్చుకున్న వారికే సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. ' ఉచిత ఇసుక' పేరుతో అక్రమంగా తవ్వినా, రవాణా చేసినా బాధ్యుల పై ఉక్కుపాదం మోపాలని పునరుద్ఘాటించారు. ప్రభుత్వం ప్రకటించిన ' ఉచిత ఇసుక ' విధానంపై స్థానిక ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో గనుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాజశేఖర్, ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, డిటిసి సుశీల, ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, సంబంధిత మండలాల తహసీల్దారులు, పోలీస్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

---

## కష్టపడితే పదవులు ఖాయం ఇదే తెలుగుదేశం సిద్ధాంతం

**టీడీపీ పార్లమెంటరీ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు**

**శాలువాతో సత్కరించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**









**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, డిసెంబర్ 29)**

తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటరీ కమిటీకి కందుకూరు నియోజకవర్గం నుంచి ఇటీవల నియమితులైన సభ్యులు, శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ని సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తమకు పదవులు రావడానికి సహకరించిన ఎమ్మెల్యేకు వారంతా కృతజ్ఞతలు తెలియజేశారు. పార్లమెంటరీ కమిటీ ఉపాధ్యక్షులు ఉన్నం వీరాస్వామి, అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ మహబూబ్ బాషా (రూబీ)లు ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు వారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఒక్కొక్కరికి స్వీట్ తినిపించి, శాలువాతో సత్కరించారు. తెలుగుదేశం పార్టీలో కష్టపడిన వారికి తప్పక గుర్తింపు ఉంటుందని, పదవులు వాటంతటవే వస్తాయని అన్నారు. పదవులు పొందిన వారంతా పార్టీ బలోపేతానికి మరింతగా కృషి చేస్తూ, మరెన్నో ఉన్నత పదవులు పొందేలా కష్టపడాలని ఎమ్మెల్యే నాగేశ్వరావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పార్టీలోని ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

---

## జాలలపాలెంలో ఘనంగా వస్త్రాల పంపిణీ

**పేదల ముఖాల్లో చిరునవ్వు చూడటమే లక్ష్యం – మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు**

**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, డిసెంబర్ 29)**



నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగలను పురస్కరించుకొని వినుకొండ రూరల్ మండలం జాలలపాలెం గ్రామంలో పేదలకు నూతన వస్త్రాల పంపిణీ కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గొట్టం గోవిందరాజులు ఆధ్వర్యంలో, నాయకులు వంకాయలపాటి నాగేశ్వరరావు సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, పీఏసీ సభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

**ఘన స్వాగతం.. భారీ ఊరేగింపు:**

గ్రామానికి విచ్చేసిన బొల్లా బ్రహ్మనాయుడుకు గ్రామస్తులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన భారీ ఊరేగింపులో ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

**ఆడపడుచులకు చీరల పంపిణీ:**

ఈ సందరరేగా బొల్లా బ్రహ్మనాయుడు చేతుల మీదుగా గ్రామంలోని వందలాది మంది ఆడపడుచులకు చీరలు, అన్నదమ్ములకు పంచలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ పండుగలను సుఖసంతోషాలతో జరుపుకోవాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టడం సంతోషదాయకమన్నారు. పేదల సంక్షేమానికి తమ వంతు కృషి ఎప్పుడూ ఉంటుందని, ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టిన నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అమ్మిరెడ్డి అంజిరెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ కార్యదర్శి వెంకటరామిరెడ్డి, జెడ్పీటీసీ సురాబత్తిని రాజేశ్వరరావు, మండల కన్వీనర్లు దండు చెన్నయ్య, కాకర్ల నారాయణ రెడ్డి, నాగేశ్వరరావు, ముప్పరాజు వెంకటేశ్వర్లు, రామ తులసి రెడ్డి తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.